Reg. No. 1118.

Founder: K. NAGESWARA RAO.

ఆంధ్రపత్రిక

విడిపత్రిక అణా

Editor : S. SAMBHU PRASAD.

Vol. 29. ★ ANDHRA PATRIKA, MADRAS, TUESDAY, 9-6-42 ★ No. 70

315380

మిడ్వేయుద్ధం సంగ్రామ క్రమమును మార్చును
పసిఫికురంగం స్థితిగతులు - అడ్మిరలు కింగ్ సమీక్ష

బర్మాలోని చీనాసేనలు

యూనాను చేరినవి

యూనాను గవర్నరు ప్రకటన

చంకింగు, జూన్ 8: —

యూనాను గవర్నరు జనరల్ లుంగి యూనుగా కీ క్రింది ప్రకటన గావించిరి:—

బర్మానుండి సురక్షితముగా నుపసంహరింపబడిన చీనా సేనలన్నియు యూనానునందలి ప్రధాన చీనాసైన్యములతో కలిసిరి. బర్మాయందలి చీనా సేనల ప్రధానసేనలో కలియకుండ చేయుటకు జపానువారు గావించిన ప్రయత్నము విందువలన భగ్నమైనది. ఇకముందు బర్మాలో జపానువారిపై చీనాసేనలు తిరుగుదాడి చేయకుండ నాపుటకు జపానువారు గావించిన ప్రయత్నములుగూడ యిందువలన భగ్నమైనవి. జపానువారు కన్మింగుపై దాడిగావింప ప్రయత్నించుచో శత్రువును ఆఖరువరకు యెదుర్కొనుటకు నేను సేనను నడిపెదను. యూనాను ప్రజలుగూడ శత్రువు నన్నివిధముల ప్రతిఘటింతురు.

జపాను ప్రయత్నము విఫలమైనది

యూనానులో జపానువారి ప్రయత్నము పూర్తిగా నిష్ఫలమైనదని చెప్పవచ్చును. చీనా సైనికులును, యూనాను ప్రజలును పరస్పరము బాగుగా తోడ్పడుటవలన జపానువారి ప్రయత్నము విఫలమైనది. యూనాను రాజధాని నగరమును, బర్మారోడ్డు అంతమగు ప్రదేశమగు కన్మింగుపై దాడి వెడల జపానువారెన్నడు సాహసింపజాలరని నేను నమ్ముచున్నాను. ఈ రాష్ట్రములో 84 జిల్లాలు కలవు. వీనిలో 80 జిల్లాలలో ఆత్మరక్షణకై ప్రజలు దళములుగా నేర్పడిరి.

బర్మాలో కొంతచీనాసేన యున్నది

తరువాత చీనా సైనికాధికారులు గావించిన ప్రకటనలో ఈ క్రిందివిధముగా కలదు:

బర్మాయందలి చీనాసేన నంతటిని యూనాను రాష్ట్రములోనికి తీసికొనిపోలేదు దానిలో కొంత భాగమింకను బర్మాలో పోరాడుచున్నది.

బర్మాపై బ్రిటిష్ విమానదాడులు

అక్యాబ్ హోమలినుపై బాంబులు

న్యూఢిల్లీ, జూన్ 8:—

విమానశాఖవారీ క్రింది ప్రకటన గావించుచున్నారు:—

రాయల్ విమానదళమునకు జెందిన బాంబర్లు జూన్ 7 తేదీన అక్యాబ్‌పై దాడిగావించిరి. మన విమానములు క్రిందుగా వెళ్లి ఒక వ్యాపారనౌకపై బాంబులు మరఫిరంగులు ప్రయోగించెను. సరుకుదించు ప్రదేశము చెడిపోయియుండును. కాని వానివలన క్రింద జరిగిన నష్టమును తెలిసికొనలేకపోయెను. మరికొన్ని బాంబర్లు క్రిందుగా వచ్చి చిండ్విన్ నదితూర్పునున్న హోమలినుపై బాంబులు వేసెను.

హెడ్రికు అంత్యక్రియలు

బర్లినులో జరుగును

బర్లిను, జూను 8:—

హెడ్రిక్ శవము ఈవారాళ ఉదయం ప్రేగ్ నుండి బర్లినులోని అన్హాల్టరుస్టేషనుకు తేబడెనని అధికార జర్మను వార్తాసంఘము దెలిపెను. జర్మను పోలీసులు, యస్.యస్. దళము వారు బారులుదీర్చి నిలిచియుండిన మార్గమందు స్టేషనునుయెదుట బహిరంగస్థలమునకు యీ శవపేటిక గొంపోబడెను. అక్కడనుండి ఆపెట్టె మోటారుబండిలో విల్‌హెల్మ్ స్ట్రాస్‌కు గొంపోబడెను. కొత్త రీచ్‌ఛాన్సలరుయొక్క మోసక్ హాలులో రేపటిరోజున హెడ్రిక్ శవం సగౌరవంగా పాతిపెట్టబడును.

బాల్టికురేవునుండి 80 వేల కాందిశీకులు

బర్లిను, జూన్ 8:—

విశేషంగా గుండ్లజెబ్బలకు గురియైన బాల్టికురేవు రాష్ట్రాన్ను వదలివచ్చిన కాందిశీకులసంఖ్య దాదాపు 80 వేలు అయియున్నదని జర్మను పత్రికావార్తలు దెలుపుచున్నవి.

మిడ్వేయుద్ధం సంగ్రామ క్రమమును మార్చును
పసిఫికురంగం స్థితిగతులు - అడ్మిరలు కింగ్ సమీక్ష

లిబియా యుద్ధరంగం



ఒకటాంకి దళమునకు లొంగిన జర్మనిసైనికులు ఖైదీచేయబడి కాంపుకు తీసికొనిపోబడుచున్నారు

పాంటో చైనాసేనల వశమగుట

చైనానౌకాశ్రయముపై జపాను యుద్ధనావల దాడి

చైనా యుద్ధములో జపాను సేనలకు అపారనష్టము

చంకింగు, జూను 8.—

మధ్య కకియాంగులో విమానాశ్రయములకు సెలవను చూషియునునగరమును జపానువారు ప్రవేశించిరని యిచ్చట ప్రకటన జరిగెను. కాని ఈపరివర్తనమునకును, యిప్పుడు జరుగుచున్న ముఖ్య యుద్ధపర్యవసానమునకును యెట్టి సంబంధములేదని చీనా సైనికాధికారు లనుచున్నారు.

సోమవారము సాయంత్రము చీనా సైనికాధికారులు గావించిన ప్రకటనలో ఈ క్రింది విధముగా కలదు:—

"చూషియెను చుట్టు జూన్ 6 వ తేదీ మధ్యాహ్నమునుండి యుద్ధం అతిఘోరముగా జరుగుచున్నది. చీనావారి దాడుల వలన చూషియెను పరిసరములయందలి శత్రుసైన్యములకు విశేషనష్టము కలిగెను.

ముఖ్యపట్టణమును చీనావారు తిరిగి పట్టుకొనిరి

చంకింగు, జూన్ 8:—

కియాంగ్సీయందలి టంగ్షియాంగ్ వద్దను, సాంటంగునందలి సా-మో- చూవద్దను ఘోరయుద్ధములు జరుగుచున్నవి. దక్షిణ షాన్సీ రాష్ట్రమునందలి జపానీసు స్థావరములపై దాడిచేసిన చీనా సేనలు ఫెంచెంగు పశ్చిమముగా నున్న ముఖ్య పట్టణమగు పాంచోను మరల పట్టుకొనిరి. చాల యుద్ధసామగ్రి మనవశమయ్యెను; అని నేటి రాత్రి చీనా సైనికాధికారులు ప్రకటించిరి.

చీనాపట్టణములపై జపాను విమానదాడులు

చంకింగు, జూన్ 8:—

కొన్ని జపాను విమానములు నేడు క్వాంటంగునందలి పశ్చిమ ఉత్తర నదులమధ్యనున్న సియాంగ్, జెవాయి, పాక్‌పాపట్టణములపై మాటిమాటికి దాడులు గావించెను కాంటన్ ఉత్తరమున దిగుచున్న తమసేనల సహాయార్థము వారిట్లు చేసియుందురు.

కయాంగ్సీలో 18 జపానీసు విమానములు నాల్గుజట్లుగా నేర్పడికయాంగ్సీ-హూనాన్ రైల్వేమీదనున్న ఫెంగ్‌చెంగు, చాంగ్‌షూ పీ పట్టణములపై బాంబులు వేసెను. పరిశీలనార్థము పచ్చిన ఒక విమానము హుషిన్యూమీద తిరిగివెళ్లెను. ఇక్కడ రైల్వేమీదనేయున్నది.

చీనా నౌకాశ్రయముపై జపాను నావలదాడి

చంకింగ్, జూను 8:—

మిన్ నది ముఖద్వారమువద్దనున్న జపాను యుద్ధనావలు ఫూకియన్ తీరమున ఫూచోకు ఈశాన్యముగానున్న చీనా నౌకాశ్రయమగు మూటుపై ఫిరంగులు కాల్చెను. ఇప్పుడు, పాంషీలో టాంగ్‌పూ రైల్వే పట్టణమునున్న అనేకస్థలములలో తీవ్రపోరాటం జరుగుచున్నట్లు తెలియుచున్నది. మియాంగయాంగు నందలి జపానుసేనలు దక్షిణమున ఫెంగ్‌పైపుగా దాడి ప్రారంభించిరనియు, నిచ్చట ఘోరసమరము జరుగుచున్నదనియు తెలిసినది. పశ్చిమ హోపేయందు యాట్సీనదిమీదున్న కయాంగ్‌నింగు, సాహీలనద్ద చీనావారు అనేకదాడులు ప్రారంభించిరని తెలియుచున్నది.

జపానువారికి విశేష జననష్టము

చంకింగు, జూన్ 8:—

చైనా సైనికులు యూచూపో, మెయిజ్‌టీ, యోలాంగులవద్ద దాడులు చేయుగా త్రోత్తసైనికులతో యూనన్ రాష్ట్రమున మందుకు నడుచుచున్న జపాను దళములలో చాలవందలమంది హతులైరని నేడు చీనా సైనికాధికారులు ప్రకటించుచున్నారు. లిషూ, పింగుచూ యెంగ్‌చాంగులమధ్య యింకను పోరాటము జరుగుచున్నది.

ఉత్తర కయాంగ్సీ రాష్ట్రములో దాడులు గావించిన చీనాసేనలు జపానుసేనలను నాశనముచేసి, చాల యుద్ధసామగ్రి పట్టుకొన్న మీదట సైనికముగా నత్యంత ప్రాముఖ్యము వహించుచున్న లూసియూన్ పట్టణమును మరల పట్టుకొనిరి.

చీనా చాటుమాటు యుద్ధసైనికుల చర్యలు

చంకింగు, జూన్ 8:—

ఫాక్టరీలలో పనిచేయుచు, చాటుమాటుగా శత్రువుపైబడు చీనాసైనికులు యుద్ధములో చాల ముఖ్యస్థానము వహించుచున్నారు. ఈ చాటుమాటు యుద్ధచర్యలు చకియాంగు రాష్ట్రములో విశేషముగా జరుగుచున్నవి. వానిని జపానువారెన్నటికి నిరాకరించి వేయజాల రని చీనావారనుచున్నారు. చీనావారు ముందుకు రాగానే ఫాక్టరీలలో పనిచేయుచున్న చీనావారు వెనుకగావెళ్లి పోరాడి అనేక స్థలములను పట్టుకొనుచున్నారు. స్వయంసమృద్ధికి, శత్రువునాశమునకు ఈ సేనలు పనికివచ్చుచున్నారు.

జపాను నౌకాబలం చులకనచేయడం ఉచితంకాదను హెచ్చరిక

మిడ్వే యుదప్రాముఖ్యం - నావికాధికారుల ప్రకటనలు

వాషింగుటను, జూను 8:—

పసిఫిక్ మధ్యభాగమున జరిగిన యుద్ధమున జపానుకు "గొప్పపరాజయమం" కలిగిందని యంనైటెడుస్టేట్సు నౌకానిపుణులు చెప్పుచున్నారు. కాని, శత్రునౌకాబలంలో సగంగూడ యుద్ధంలో దిగియుండినట్లు లేదు. ఆసంగతిని ముందుచర్యలలో మరువకూడదు.

మరల విజృంభించడానికి గాని, అమెరికను, మిత్రమండలి బలములు జరుపు విజృంభణను ప్రతిఘటించుటకుగాని శత్రువుకు తగినంతనౌకాబలము ఇంకాఉండవచ్చుననికూడ వారు చెప్పుచున్నారు.

అడ్మిరల్ కింగు ప్రకటన

వాషింగ్టను, జూన్ 8 :—

నిన్నరాత్రి యునైటెడు స్టేట్సు నౌకాదళ సర్వసేనాని అడ్మిరల్ కింగు పత్రికలకు చేసిన ప్రకటనలో హవాయి బహిస్థానములను ఆక్రమించుయత్నములో జపానువారు తమ నౌకాబలమును చాలావరకుమాంచిరని చెప్పి, మిడ్వేయుద్ధము ప్రాముఖ్యమని నొక్కి తెలిపెను. యునైటెడు స్టేట్సుకంటె జపానుకు నావలను ఉత్పత్తిచేయుశక్తి తక్కువ. మిడ్వేలో జపానుబలములకు గట్టిదెబ్బలు తగిలినా, వారి కింకా తీరస్థావరముగల విమానములు చాలా ఉన్నవి. ఈ గొప్ప నౌకా విమానయుద్ధము జరుగగలదని యునైటెడు స్టేట్సు నౌకాదళమువారు ముందుగనే గ్రహించి అందుకు తగినవిధంగా తమబలములను ఉంచిరి. ఈయుద్ధము పసిఫిక్ సంగ్రామ క్రమమునే మార్చివేయవచ్చును. జపాను పోటుబలములకు కలిగిన నష్టము మొత్తముపైన అది ఆధారపడియుండును. రక్షకోర్బరు పసిఫిక్‌కు సూత్రంవంటిది. బట్టి హవాయిలుంకలను ఎంతనష్టమైనా రక్షించుకొనవలెను, అని అడ్మిరల్ కింగు చెప్పెను.

జపానువారు ఉపసంహరించిరా? లేక ఓడిపోయిరా?

మిడ్వేయుద్ధమున జపానువారు ఓడిపోయిరని స్పష్టంగా అడ్మిరల్‌కింగు చెప్ప నిరాకరించెను. "వారు ఉపసంహరించినప్పటికినీ జపానువారు ఓడిపోయిరని నేను చెప్పను" అని అతడనెను. అమెరికను తీరస్థావరవిమానములు మిడ్వేలో చాలా గొప్పగా పనిచేసినవని అతడు చెప్పెను.

శత్రువును వెంటాడకూడదా?

ఈ దేశంలోని 13 కోట్లమంది తంత్రజ్ఞులు శత్రువును వెంటాడియుండవలె నని వాదించగలరు. కాని మిడ్వేలో రక్షకవిమానముల చర్యమువల్లనే జపానువారికి తీరస్థావర విమానమున్నచోటికి మనము దూకడం తెలివైనపనికాదు, అని అడ్మిరల్ కింగు చెప్పెను.

డచ్చిహార్బరు పరిస్థితి

డచ్చిహార్బరు పరిస్థితి అస్పష్టంగా నుండుటకు రెండు కారణము లున్నవి. (1) అనేకదినాలనుండి అక్కడ వాతావరణము అధ్వాన్నంగానున్నది. (2) అక్కడి అధికారులకు సాధ్యమైనంత తక్కువ భోగట్టా పంపవలె నని ఆజ్ఞాపించియున్నాము, అని అడ్మిరల్ కింగు చెప్పెను.

జపాను దాడికి కారణము

ప్రస్తుతం జపానువారు పసిఫిక్‌లో ఈ విధంగా దూరుటకు కారణములనురించి అడ్మిరల్ కింగు ఇట్లనెను:—

ప్రవాళసముద్రయుద్ధం తర్వాత జపానువారు ఎక్కడనో, ఏమోచేస్తారని స్పష్టమైనది. వారికున్న బలములు, మొత్తం మిలిటరీ పరిస్థితిబట్టి ఎక్కడనో దూకుదురని తేలినది ఆస్ట్రేలియా మొదలయిన స్థలములు నానాటికి బలమగుచుండగా వారు చూచుచూ ఊరకుండ వీలులేదు. పటమును చూస్తే, జయప్రదంగా దాడిగాని దండయాత్రగాని జరుపుటకును, ఓడితే అమితనష్టం, పూర్తి నాశనంలేకుండ తప్పించుకొనుటకును డచ్చిహార్బరు, మిడ్వేమంచి అవకాశ మిచ్చుచున్నదని ఎవరికైనా బోధపడగలదు. అంతేగాక, ప్రవాళసముద్రంలో ఇనీవల దెబ్బతగిలినా జపానువారు మళ్లీ అక్కడ దెబ్బతీయవచ్చు నని మాకు బాగా తెలియుండెను. ఈవిధంగా మిడ్వేపై దాడిజరవచ్చు నని మేము సిద్ధపడి, అలాస్కాపై కూడ దాడి జరుగవచ్చునని గుర్తించి యుంటిమి.

ప్రమాదం గుర్తించుట

ఈ విధంగా మిడ్వేపై దాడి జరుగవచ్చునని అనుకొని అందుకు బలములను ఏర్పరచుటతో పాటు యునైటెడుస్టేట్సు ఆస్ట్రేలియామధ్య రాకపోకల మార్గమును రక్షించు అవసరము గమనించవలసి యుండెను. ఏచర్య తీసుకొన్న మరొకచోట శత్రువు దెబ్బతీయవచ్చునో అందువల్ల కలుగగల ప్రమాదమును బాగా లెక్కచేసుకొని చర్య తీసుకొన నిశ్చయింపబడెను.

శత్రువు ఎప్పుడు, ఎక్కడ, ఎంతబలంతో దెబ్బతీస్తాడో మాకు నిశ్చయంగా తెలియుంటే మేము ఇతరచోట్లనుండి మన బలములను కొంత అక్కడికి పంపియుండవచ్చును. కాని ఇప్పటిచర్యకు కలిగిన ఫలితముల బట్టి మేము అందుకు క్షమాపణ కోరవలసిన అగత్యం లేదని నానమ్మకము."

ప్రతిష్ఠకొరకు, ప్రాకులాడుట

మిడ్వేయుద్ధంలో పాల్గొన్నవి, పాల్గొనసిద్ధముగానుండిన మనబలముల వివరము తెలపలేదు. జపానువారికి బహుశా వాటిసంగతి సరిగా తెలియదు. కాని తెలుసుకొనగల కారణం చాలా ఉన్నది. టోకియో మీద జెనరల్ డూలిటిల్ జరిపిన దాడి తర్వాత జపానువారు తమ ప్రతిష్ఠకొరకు ప్రాకులాడుచూ ఏదోచేయవలసి యుండెను. ప్రవాళ సముద్రములో నిష్కర్షగా దెబ్బతిన్న తర్వాత ఆ అవసరముమరి హెచ్చినది. ఆసంగతిని నేను, జెనరల్ మార్షల్, స్టింసన్ గార్లు గుర్తించినాము. ప్రవాళ సముద్రయుద్ధంలో ముఖ్య సంగతులను త్వరలో తెలుపుతాము. ఆయుద్ధం తర్వాత జపాను గొప్పయుద్ధనావలు మన పరిశీలనా విమానములబారికి మించి దూరం పోయినవి.

ఉభయ నౌకాబలము

జపానువారిని, మనని చాలా జలాంతర్గాములు పడమటి పసిఫిక్‌లో అక్కడక్కడ ఉన్నవి. అని మాకు చాలా వ్యతిరేకాత్మకమైన భోగట్టా ఇవ్వగలిగినవి.

ఇప్పుడు అమెరికాలో ఉత్పత్తియగుచున్న యుద్ధనావలన్నీ ఏకమహాసముద్ర నౌకాదళాన్ని పూర్తిసంఖ్యకు తెచ్చుటకే జరుగుచున్నవి. ఆ సంఖ్య వాషింగ్టను సంధిలో నిర్ణయింపబడెను. పాతపడిన నావలకు బదులు కొన్ని ఉత్పత్తి అగుచున్నది. ఉభయ మహాసముద్ర నౌకాదళమునకు ఉద్దేశించిన తొలినావలు అగుపడడానికి ఇంక ఆరు నెలలు పట్టును. ఉభయ మహాసముద్ర నౌకాదళంలోని నావలు అనేకములు పనిచేయుటకు రెండు సంవత్సరాలుపట్టును. ఇది మనస్థితి. జపానుమాత్రము అనేక సంవత్సరములుగా అమిత జోరుగా యుద్ధనావలను నిర్మించుచుండెను. యుద్ధప్రారంభమున వాషింగ్టను సంధిలో విధింప

(4 వ పేజీ చూడుడు)

కేంద్రశాసనసభల కాలపరిమితి

సంవత్సరం పొడిగింపబడెను

న్యూఢిల్లీ, జూను 9: —

కేంద్రశాసనసభల జీవితకాలమును 1942 అక్టోబరు 1 వ తేదికి తరువాత 1 సంవత్సరం వరకు పొడిగించుటకు నిశ్చయింపబడినట్లు ప్రభుత్వప్రకటన దెలుపుచున్నది. ప్రస్తుత శాసనసభలకాలం ఒకసంవత్సరం వరకు పొడిగిస్తూ వెనుక 1941 జూలై 10 వ తేదీని ఉత్తరవు జారీచేయబడియుండెను.

శాసనసభల శరదృతువుసమావేశం వివరయుమై శాసనసభ్యుల సౌకర్యములను ఆలోచించి పూజాసెలవులకు అనంతరం అక్టోబరు కడపటిరోజులలో యీ సమావేశాలు జరపటానికి గవర్నరుజనరలంగారు తుదకు నిశ్చయించియున్నారు.

లవాలు బయం

పదచ్యుతి కలుగునను ఆందోళన

హిట్లరును తృప్తిపరుపప్రయత్నం

లండను, జూను 8:—

రాయిటరు ప్రత్యేకవిలేఖరి ఫ్రెంచి సరిహద్దునుండి యిట్లు వార్త పంపుచున్నాడు.

నాజీలకు సహకార మొసగే విషీ ప్రధాని ఎం. లవాలుగారు నాజీలు తన స్థానంలో విఖ్యాత ఫ్రెంచి ఫాసిస్టు నాయకుడగు డెరాయిట్ గారిని ప్రతిష్ఠించి తన్ను తొలగిస్తారేమో యని భయపడుతున్నట్లు విషీనుండి వచ్చిన ప్రయాణికులు దెలిపిరి.

ఈవిధమైన భయంతో నుండబట్టి లవాలుగారు నాజీ యజమానులను తృప్తిపరచటానికి జర్మనీ పారిశ్రామికాభివృద్ధివిషయంలో ఎక్కువగా తోడ్పడేందుకు పూనుచున్నారు. జర్మనీపట్ల ప్రతికూల చర్యలను ఆలోచివేయుటకును నాజీలతో సహకారం సాగించేందుకును తనకు శక్తికలదని జర్మనులకు నచ్చజెప్పటానికని లవాలుగారు ఫ్రెంచి పోలీసుపై అధికారం స్వీకరించారని యెంచబడుచున్నవి.

డారియట్ కూటమిపట్ల ప్రజాదరణంలేదని జర్మనీ నమ్ముననట్లు చేయుటకు డారియట్ యొక్క పత్రిక సంపాదకుడైన ఆల్బర్ట్ బెమెంటు హత్యనుకూడా వీరు కొంతవరకు ప్రోత్సహించిరనియు వదంతి కలదు.

జర్మనీకి ఫ్రెంచి కార్మికులు

జర్మనీకి మళ్లీ 150000మంది ఫ్రెంచి కార్మికులను పంపటానికి యం.లవాలుగారు అంగీకరించియున్నట్లు విషీనుండి వార్త తెలుపబడుచున్నది. జర్మనీలో యిప్పటికి పనిచేస్తున్న 160000 ఫ్రెంచి కార్మికులకు అదనముగా మళ్లీ పైన తెలిపిన సంఖ్య పంపబడును.

బస్రాలో అమెరికానేనలు?

20,000 సైనికులు వచ్చినట్లు జర్మను రేడియోవార్త

అంకారా, జూన్ 8:—

20 వేల అమెరికాసైనికులు 4 నావలలో బస్రాచేరియున్నట్లు జర్మను రేడియో దెలిపిన వార్తలు సూచిస్తున్నవి.

తోటల ఆనందము

నీ శక్త్యానుసారము, నీవు పాటుబడినయెడల, మన దేశములో ఆహారవిషయమై చింత యనవసరము. నీ కొక తోటయున్నయెడల, చిన్నదైనప్పటికిని, నీవు కనీసము యుద్ధభయము నుండి యైనను విముక్తుడవు కాగలుగుదువు.

నీవు తినుయాహారము నిన్ను సరియైన ఆరోగ్యములో నుంచని యెడల వనవిహారసౌఖ్య మనుభవించలేవు. ఇప్పుడే వానాకాలమునకు ఏర్పాటుచేయుము. చెడిపోనివియు, తొందరగా పెరుగునవియు యగు బంగాళాదుంపలు, ఉల్లిపాయలు, అరటికాయలు, మరింకేదైన కూరగాయలు పండించే ప్రయత్నము చేయుము.

అధిక ఆహారమును పండించుడు.

హిందూదేశపు యుద్ధదళమును తయారుచేయుడు.

EDUCATIONAL

THE ANDHRA CHRISTIAN COLLEGE, GUNTUR

THE ANDHRA CHRISTIAN COLLEGE, Guntur, re-opens on the 24th June, for admissions Regular classes begin from 1st July, 1942
Apply for Prospectus to the PRINCIPAL

వార్షా ట్రెనింగ్ స్కూలు
మద్రాసు రాజధానిలో ఇది ఒక్కటే.
(ప్రభుత్వంవారిచే రికగ్నైజు చేయబడినది)

ఆంధ్రజాతీయకళాశాల
మచిలీపట్టణము.
1942 సం॥ జూన్ 15 తేదీన తెరువబడును

సెకెండరీ గ్రేడ్ ట్రెయిన్‌డు ఉపాధ్యాయులనుండి మాత్రమే దరఖాస్తులు కోరబడుచున్నవి. నిర్ణీత దరఖాస్తు ఫారములు, ప్రిన్సిపాలు వద్ద నుండి తెప్పించుకొనవచ్చును పదరు నిర్ణీతఫారములలోనే దరఖాస్తులు పంపుకొనవలెను. యైడెడ్ స్కూలు ఉపాధ్యాయులకు ప్రభుత్వమువారు నెలకు రూ. 10/-లు స్టయిఫెండులు మంజూరు చేయుదురు. ఉత్తమమైన హాస్టలు సౌకర్యము సమకూర్చబడును.

ప్రకటనలు

ఆంధ్రపత్రికలో 29-5-1942 తేదీ శ్రీ వానిలాల జాలయ్యగారి ప్రకటనను చూచితిని. నేను ఆయన కుమారుడైన శివరామ కృష్ణశాస్త్రిని దత్తు యివ్వలసినదిగా యెన్నడు అడిగియుండలేదు. ఆపిల్లవానిని నేను యెప్పుడు దత్తుచేసుకునియుండలేదు. నా ఆస్తివిషయములో అక్రమపులాభమును పొందవలయుననే దురుద్దేశ్యముతో శ్రీ వారజాసి వీరరాఘవస్వామి వగైరాల దురోపదేశమువల్ల యీ విషయములు కల్పనచేయబడినవి. నేను యెప్పుడైనను దత్తుచేసుకొనదలచిన యెడల, నాకు తెలువరును పిల్లవానిని దత్తు యివ్వకుండా భయముకొరకు యిట్టి ప్రకటనలను చేయుచున్నారని నేను నమ్ముచున్నాను. అట్టి యసత్యపు ప్రకటనలను పెద్దలు నమ్మకుందురు గాక యని గోరుచున్నాను. ది 28-9-41 తేదీగల ఆంధ్రపత్రికలో యీ విషయములో నా ప్రత్యుత్తరము ప్రకటింపబడియున్నది.

రాయప్రోలు వెంకటావుధానులు.

బంగాళా నాగపూర్ ఇనుపదారి
(ఇంగ్లాండులో స్థాపితము)
ఇందుమూలముగా యావన్మంది జనులకు తెలియజేయునది యేమనగా-వాల్తేరు రైల్వే ఆవరణలోని దారులన్నియును బెంగాల్-నాగపూర్ రైల్వే కంపెనీవారి స్వంతముగావున అవన్నియునూ 1942వ సం॥ జూన్ నెల 15 వ తేదిని జనసామాన్యమునకు గాని బండ్లకుగాని రహదారి లేకుండగ మూయబడును.

టిటిలాఘర్ 2-6-1942 } ఏ. ఎమ్. ప్లాయిడ్, డిస్ట్రిక్టు ఇంజనీయర్, టిటిలాఘర్.

శ్రీకృష్ణ ఆయుర్వేద ఫార్మసీ
హెడ్డాఫీసు: ఏలూరు.
శాస్త్రోక్తమైన, గుణవంతములయిన సమస్త ఆయుర్వేద ఔషధములు యుద్ధపూర్వపు ధరలకు విక్రయించబడును.
కేటలాగు ఉచితము.

అర్షరసాయనశాల
ముక్త్యాల (కృష్ణా)
మా ప్రసిద్ధౌషధములనుఒకసారివాడిచూడుడు.
1. అభ్రకభస్మము(అమృతమువంటిది)
2. వసంతకుసుమాకరము (ప్రమేహములకు పెన్నిధి)
3. మహాసూతికాభరణము (బాలింతలకు పరమౌషధము)
4. సువర్ణ సుందరరసము (సర్వ మేహములకు సంజీవి)
5. క్షీరబలాతైలము (వాతరోగములకు వజ్రాయుధము)
6. మహా సూర్యావర్తి (పైత్యరోగాలను పారదోలును)
ఇంకా సమస్తాయుర్వేదౌషధములు దొరకును. స్వయముగా వచ్చిగాని, ఉత్తరప్రత్యుత్తరములద్వారాగాని సలహా పొందవచ్చును
Consulting Physician:—
ఆయుర్వేదిభూషణ నెం. 6.
వేటూరి శంకరశాస్త్రి, ఎ.ఎం.ఎ.సి.

గంటల పంచాంగం

చిత్రభాను సం॥ఆ॥ జ్యేష్ఠ బ॥ ద్వాదశి
1942 సం॥ జూన్ 10 బుధవారం
బు॥ ద్వా రా 8-1 అశ్వ ఉ 7-22వర్జ్యం సా 5-40 మొ 7-23 కు.
బ॥ త్రయోదశి జూన్ 11 గురువారం
సు॥ త్ర రా 9-23 భ ఉ 9-7 వర్జ్యం రా 10-12 మొ 11-57 కు.

ఆంధ్రపత్రిక
1942 సం॥ జూన్ 9-వ తేది
మంగళవారము

మానసిక చికిత్స

చెన్నరాష్ట్రమున మద్రాసులోను, వాల్తేరులోను, కాలికటులోను గల మానసిక చికిత్సాలయములందు రోగులకు తగినంత వసతి చాలుటలేదని అదివరలో ప్రతిసంవత్సరమును సర్జను జెనరలు తన నివేదికయందు దెలుపుచుండెను. ప్రభుత్వమువారాలోపమును దీర్చవలెనను నుద్దేశముతో నుండగా యుద్ధము వలన నాటంకము గల్గినది. మద్రాసు ఆసుపత్రిపై మేడగట్టుపని ఆగిపోయినది. కాలికటులోను వాల్తేరులోను ప్రారంభించిన భవనములు పూర్తియైనను యింకను మరికొన్నివసతుల జేయుటకు యుద్ధ కారణములచే విరమించినట్లు 1941 సం॥ము నివేదికలో దెలుపుచున్నారు.

అయినను మద్రాసు ఆసుపత్రిలో మానసికవ్యాధులతో నుండు పిల్లలను జేర్చుకొనుటకు రెండుభవనములను నిర్మించుటను గూర్చి ఆలోచించుచున్నటుల ఆ నివేదికలో దెలుపబడినది. ఇది చాల ముఖ్యమైన విషయ మనుటకు సందియము లేదు. అటువంటి పిల్లలకు తగిన శిక్షణము నొసంగు నేర్పాటు చేయుటయు నుత్తమ మైన విషయము ఇందుకు శ్రీ యం. రంగయ్యచెట్టిగారు భవనముల గట్టించి యిచ్చియుండ్రు. ప్రభుత్వము వారును యీ శిక్షణమునం దితోధికముగ శ్రద్ధ వహించదగును.

విశాఖపట్నములో 1941 సం॥ మార్చిలో ప్రారంభించిన మానసిక చికిత్సాలయము తృప్తికరముగ పనిజేయుచున్నట్లు తెలుపబడినది. విశాఖపట్నము కింగు జార్జి ఆసుపత్రిలో యితరరోగములతోబాటు యీ రోగమును గూడ నిదానము చేసి జైటినుంచి వచ్చిన రోగులకు చికిత్సచేయుచున్నారు. ఇట్టి నిదాన చికిత్సలకు దగిన ప్రోత్సాహమున్నయెడల ప్రతిమండలములోను హెడ్ క్వార్టర్సు ఆసుపత్రిలో వారమున కొకసారి యిట్టిదానిని యేర్పాటుచేయుటను గురించి ప్రభుత్వమువా రాలోచింపవచ్చు నని తలంచెదము.

"రిజిస్టర్డు ప్రాక్టిషనరు"

దేశీయవైద్యపట్టముల నందిన వారికమీద "రిజిస్టర్డు ప్రాక్టిషనరు" అను పదము నుపయోగించుకొనకుండ చేయుటకు మదరాసు ప్రభుత్వమువా రిపుడు ప్రకటించిన సవరణ కెట్టి అవసరమును గనుపించదు. దేశీయవైద్యపట్టభద్రులును, పాశ్చాత్య పద్ధతులయందు శిక్షణ మంది 1914 సం॥పు శాసనముక్రింద రిజిస్టరుచేసుకొనిన వైద్యులునుగూడ "రిజిస్టర్డు ప్రాక్టిషనరు" అను పదమునుపయోగించుకొనుటవలన, వారిలో విచక్షణగ దెలిసికొనుటకు ప్రజలకు కష్టమగుచున్నదను భావమునకు గూడ ఎట్టి అవకాశమును లేదు. ప్రతి ప్రాక్టిషనరును గూడ, రిజిస్టర్డు ప్రాక్టిషనరనుపదముతోబాటు తన వైద్యపట్టమును దెలుపు అక్షరముల గూడ చేర్చుకొనుచునే యుండును. దానినిబట్టి సదరు డాక్టరు ఏవైద్యపద్ధతికిచెందిన వారో తెలియుచునే యుండును. కనుక, ఆకారణముగ, ప్రభుత్వము వారిపు డీవిషయమున ఏవిధమగు మార్పును గాని గావింప నక్కర లేదు.

దేశీయ వైద్యమును గూడ అంగీకరించి, అందు కొందరికి శిక్షణ మిప్పించుచు వైద్యవృత్తి ననుసరించుటకు ప్రభుత్వమువా రనుమతి నొసగినప్పిమ్మట—వారిని రిజిస్టర్డు ప్రాక్టిషనరులు అని పిలచుటకును, అట్టి ప్రాక్టిషనరులకు శాసనమునందు గల హక్కులను వీరికి గూడ నొసగుటకును ప్రభుత్వమువా రేల సంశయింపవలెనో తెలియకున్నది. అందు కవసర మగువో, దేశీయ వైద్యపట్టముల నందినవారు గూడ 1914 సం॥పు శాసనముక్రింద రిజిస్టరు చేసుకొనుటకు వీలగునటుల సదరు శాసనమును సవరింపవచ్చును. దేశీయవైద్యమునెడల అధికారులు నవతితల్లి ప్రేమను గనుపరచుచు—పాశ్చాత్య వైద్యపద్ధతులతో సరిసమానమగు గౌరవ ప్రతిపత్తుల నొసగుటను మానుటయె గాక, వున్నవానిని గూడ తగ్గించుచున్నారు. ప్రభుత్వమువారిపుడు దలపెట్టిన సవరణల నుపసంహరించుకొని, ప్రజలయం దీవిషయమై వ్యాపించుచున్న మనుమానముల తొలగించెద రని నమ్మెదము.

వ్యాఖ్యలు-విమర్శలు

సి. ఆర్, యి. వి. ఆర్. ల స్నేహం మూనాటిదికాదు. పురాణదంపతులుగుపార్వతీపరమేశ్వరుల దాంపత్యంవలె పాత నెచ్చెలరు రాజాజీ, రామస్వామినాయకరులపొత్తు అనాది అని చెప్పవచ్చు. సి. ఆర్. ను చూడందె యి వి. ఆర్. గానీ, యి. వి. ఆర్. ను చూడందె సి. ఆర్. గానీ ఒక్కక్షణం వుండలేరు.

* * *

కాంగ్రెసుకూ జస్టిసుకక్షికీ తీవ్రమైనపోరు జరిగేరోజుల్లోనే సి ఆర్ యి. వి. ఆర్ ను కలుచూచూడలేకుండావుండలేకపోయినాడు కాంగ్రెసు మంత్రివర్గానికి తాను ప్రధానామాత్యుడుగా వున్నదినాల్లోవియోగంభరించలేక సి. ఆర్, యి వి. ఆర్. ను స్వయంగా వెళ్లి చూసివచ్చాడు. నిన్నా మొన్న సుగించివచ్చిన దక్షిణదేశ దండయాత్రలో సి. ఆర్. వుపన్యసించే బహిరంగసభకు యి వి ఆర్. విచ్చేశాడు. సి. ఆర్ యి. వి. ఆర్‌కు హర్షధ్వానాలతో స్వాగతం అందజేశాడు.

* * *

ఒడోరుల యెడబాటు సహింపలేని ఈపురాణమిత్రులిద్దరూ ఒకరినిగూర్చి ఒకరు చెప్పేమాటలు మనం విశ్వసించదగినవికావు, తోసిపుచ్చదగినవి కావు. ఇదివరలో జరిగిన సంభాషణల వివరాలేమో మనకు విదితం కాలేదు. ఇటీవల ఈరోడ్డులో పుధయులకూ జరిగిన సంప్రదింపుల ఫలితం ఇదీ అంటూ పెరియార్ రామస్వామినాయకర్‌గారు తిరుచినాపల్లిలో పత్రికావిలేఖరులతో చెప్పినమాట లివి:—

"రాజగోపాలాచారి కాంగ్రెసును చంపి, అంత్యక్రియలు చేస్తానన్నమాట నిశ్చయం."

* * *

యి. వి ఆర్, సి ఆర్. వుద్యమాన్ని ఇంకా ఎంత చక్కగా వివరించారో మా మండి. "అధికారలాలసుడై విభీషణుడు తన సోదరునితో పోరాడుటకుగాను శ్రీరాముని శరణు జొచ్చాడు రావణుని సంహరించి తాను లంకాధీశ్వరుడగుటయే విభీషణుని లక్ష్యం. ఆవిధంగానే, అధికారవాంఛాపిశాచపీడితుడైన రాజగోపాలాచారిగారు విభీషణునివలెగాక కాంగ్రెసు కోటను పడగొట్టటానికై మన సాయం అర్థించాడు. తమిళులసహాయం పొందక తానేమీ చేయలేననికూడా రాజాజీ గ్రహించాడు."

* * *

ఒకవేళ పెరియార్ పత్రికా విలేఖరితో చెప్పిన మాటల్లో ఏమైనా పొల్లున్నదేమో అని సంశయించినప్పటికీ అదే తిరుచినాపల్లిలో ఈనెల 5 వ తేదీ జరిగిన ద్రావిడ వాలంటీర్ సంఘంయొక్క వార్షికోత్సవానికి అధ్యక్షతవహిస్తూ యి. వి. ఆర్. తనకూ, రాజాజీకి భేదాలు చాలా అల్పమనీ, త్వరలోనే తాము భయులమూ 'ద్రావిడస్థానంకోసం ఆందోళన' ప్రారంభిస్తామనీ, ఉత్తరదేశనాయకుల ప్రాబల్యం పడిపోతే కాంగ్రెసులో చేరటానికి తనకూ తనపక్షీయులకూ అభ్యంతరంలేదనీఅన్నాడు

* * *

రాజగోపాలాచారిగారు, రామస్వామినాయకర్‌గారికి ఎంత స్నేహితుడైనా, రామస్వామి నాయకర్ ఎంతటి జస్టిసుపార్టీ నాయకుడైనా రామస్వామి మాటలను ఆధారంగా జేసుకొని రాజగోపాలాచారిమీద నిందవేయటం మాకిష్టంలేదు. ఐతే ఒక రాజకీయకక్షికి నాయకుడైన రామస్వామి నాయకర్‌గారు అసందిగ్ధంగా తెల్పిన పైమాటలను—అవి నిజంకాదని రుజువుచేయబడనంతవరకూ—నమ్మకుండా వుంటానికీ వీలులేదు.

* * *

రాజగోపాలాచారిగారు దక్షిణదేశ పర్యటనలో, తాము కావించిన ఉపన్యాసపరంపరలో తడవకొక్కటి మారుస్తూ వచ్చారు ఒకచోట కాంగ్రెసేమిటి దేశమేమిటి అన్నారు. వేరొకచోట కాంగ్రెసును వీడి నేనెందేగుదును అన్నారు. కొండొకచోట జపానుతోపలెనే కాంగ్రెసుతో యుద్ధం చేస్తానన్నారు. మరొకచోట కాంగ్రెసే నారక్తమన్నారు. ఈసరవిల్లి రంగులవలె ఆచారిగారి మాటలు క్షణక్షణానికీ మారుతూ వచ్చాయి. అందుచేత తమ మిత్రుడైన రామస్వామినాయకరుగారు తెల్పిన సంగతులెంతవరకు నిజమైందీ బహిరంగంగా ప్రకటించవలసిందని రాజగోపాలాచారిగారిని మేము సవినయంగా కోరుతున్నాం.

* * *

రాజగోపాలాచారిగారు మౌనం వహించినట్లయితే ఆచార్యులుగారిని గురించి పెరియార్ తెల్పిన అభిప్రాయాలు నిజమనే మేమూ, మాతో బాటు ప్రజలందరూ భావించవలసి వుంటుంది. 'అపర విభీషణుడైన సి. ఆర్', 'కలియుగ రాముడైనయి వి. ఆర్', లేకేభవించినా కాంగ్రెసు నెంతమాత్రం అంత మొందించగలరో, నేలంవిభీషణుడికి ఈరోడ్డు రాము డెంతవరకు సాయపడగలడో ఈ యాపద్విషయాలను గురించీ మేమిప్పుడు విమర్శించబోవటంలేదు ఒక్కటి మాత్రం చెప్పదలుచుకున్నాం నాయకులెందరో రావచ్చు నాయకులెందరో పోవచ్చు కాంగ్రెసుమాత్రం కలకాలం నిలిచివుంటుంది

* * *

"రాజగోపాలాచారి కేవలం ఎండమావుల వెంటబడి తిరుగుతున్నాడనేభావం ప్రజల్లో గాఢంగా నాటుకొనివుంది. తమిళనాడులోనే ఆచార్లగారి ప్రచారం ఫలించలేదు తక్కినరాష్ట్రాలలో ఆవకాశమే లేదు. ఐకమత్యం అవసరమైన ఈ సమయంలో ఈప్రచారం చేయటంవల్ల కాంగ్రెసులో చీలిక తీర్పరచి అల్లకల్లోలాన్ని ప్రోత్సహించినట్లవుతుంది కాబట్టి ఈ ప్రచారం ఇంతటితో విరమించడం మంచిది" అంటూ మాజీ ప్రధాన పార్లమెంటరీకార్యదర్శియైన అయ్యదేవర కాళేశ్వరరావు పంతులుగారు మాజీ ప్రధానమంత్రియగు శ్రీమాన్ సి. రాజగోపాలాచారిగారికి చక్కటి సలహా యిస్తున్నారు. అయ్యదేవరవారి మాటలు ఆచార్యులుగారి చెవి కెక్కునా?

సి. ఆర్.- ఇ. వి. ఆర్. సంభాషణలలో ఏమిజరిగింది

విభీషణునివలె సి. ఆర్. ప్రవర్తించునని ఇ.వి.ఆర్. ఆశ

తిరుచునాపల్లి, జూన్ 6 —

'ఏక్షణంలోనైనా జస్టిసుపార్టీ నాయకత్వాన్ని నేను వదలుకోవటానికి సిద్ధంగానున్నాను. అయితే ఈపార్టీగతి ఏమిగానో అనే నాచింత' అని శ్రీ ఇ. వి. రామస్వామి నాయకర్ నిన్నసాయంత్రం జస్టిసు యువసులపభలో మాట్లాడుతూ చెప్పారు.

పార్టీవృద్ధి - క్షయం

ఈ పార్టీని పెంచి పెద్దచేసి, నాశన మవటం నేను చూడలేను. పార్టీపతితావస్థయందుండగ నేను దీన్ని చేపట్టి ప్రజలఅభీష్టానికి అనుగుణంగ దిద్దుకువచ్చాను. జస్టిసుపక్షం నిరంకుశపంథగాదు నాయకత్వంకోసం నేను పాకులాడటంలేదు. ఈ పదవి కంటకప్రాయమే గాని పౌఖ్యప్రదము గాదు.

'కాంగ్రెసు అంతం చూస్తాం'

శ్రీ రాజగోపాలాచారి తన్ను చూచిన విషయాన్నిగూర్చి ఇల్లా నెప్పారు

మేమిద్దరం రహస్యంగా కుట్రసీమాపన్నలేదు కాంగ్రెసులో కలతలుతప్పవు. కలతలు వచ్చినవి. ఇక ఇవి పరిష్కారమగు సూచనలు కనుపడవు. "అధికారవాంఛ తలకెక్కి రావణునిచంపి, సింహాసనము తానధిష్ఠించుటకు విభీషణుడు రాముని శరణుజొచ్చినపగిది, రాజాజీ, అధికారాంధతమోవృతుడై, కాంగ్రెసుతో తాను సాగింపనున్న తీవ్రపోరాటములకు మనిషహాయ మపేక్షించి మన అండ చేరినాడు. తమిళులనుండి దూరుడై ప్రయోజనము లేదని రాజాజీ తెలసివచ్చినాడు. రాముని అభీష్టంగూడా రావణుని చంపుటయే. విభీషణుడు తినగుట్టు బయట పెట్టుటయా ఒక విధముగ మేలే. అతడు కాంగ్రెసును అంతమొందించి అంత్యక్రియలు గూడా జరిపి తీరును. (బి. వి)

సప్లయిమార్గవిధ్వంసమునకు తీవ్ర ప్రయత్నము

లిబియాలో ఉభయపక్షములు చేయుచున్నపని

నైట్సుబ్రిడ్జికి పడమర తీవ్రమగు యుద్ధం జరుగవచ్చును

క్రొత్త జర్మను సైనికకేంద్రమును రోమెలుగా రేర్పరచుట

కైయిరో, జూను 8.—

లిబియాలో బ్రిటిష్‌సైనికులకు కేంద్రముగానున్న నైట్సుబ్రిడ్జికి ప్రతిగా జర్మను సైనిక కేంద్రము నొకదానిని రోమెలుగా రేర్పాటుచేసిరి. నైట్సుబ్రిడ్జికి పడమరన మరల ఘోరమగు యుద్ధము జరుగునని దీనినిబట్టి ఊహించవచ్చును.

లండన్, జూను 8.—

యుద్ధరంగమునకు, పడమటి నుండి వచ్చు జర్మను సప్లయి మార్గమును బ్రిటిషువారును, తూర్పు నుండి వచ్చు బ్రిటిషు సప్లయి మార్గమును జర్మనులును ఆటంకపరుప యత్నించుచున్నారు. ఈ ప్రయత్నములో ఎవరు నెగ్గుదురో వారికి విజయము సమకూరునని అన్నాలిస్టు వ్రాసెను.

కైయిరో, జూను 8.—

సోమవారంనాడు వెలువడిన బ్రిటిషు ప్రకటన:—"ప్రధాన జర్మను టాంకుదళము నైట్సుబ్రిడ్జిపై దాడివెడలెనుగాని అచ్చటి బ్రిటిషు ఫిరంగిదళములు దాడిని నిలువరించెను.

బీర్‌హాకీముపైన జర్మను కాల్బలదళములును, టాంకులును మరల విజృంభించగా స్వతంత్రఫ్రెంచిసేనలు మరల అడ్డుపడి విజయము చూరగొనగలిగెను

మూడు విమానములు జర్మనుసేనలకు సప్లయిలు కొనివచ్చు మోటారు శకటములను స్వాధీనము చేయుచున్నవి."

లండను, జూను 8.—

లిబియాలో టోబ్రూకును పట్టుకొనుటద్వారా జర్మనులు జరుపుచున్న ఈయుద్ధయుయొక్క ప్రస్తుతస్థితిని అన్నాలిస్టు ఇట్లు విశదపరచుచున్నాడు.—

"నైట్సుబ్రిడ్జిని వశపరచుకొనిన అచ్చటి నుండి పురోగమనము సాగించవచ్చునను ఉద్దేశ్యముతో బయలుదేరిన గొప్ప జర్మను టాంకుదళములు, 25 పౌండ్ల బరువుగల సప్లను వర్షించు బ్రిటిషు ఫిరంగుల ధాటికి వెఱచి ముందుకు పోజాలకపోయెను టాంకులను ఛేదించు బ్రిటిషుఫిరంగులుగూడ అమోఘముగా పనిచేసినవి.

సప్లయిమార్గ విధ్వంస ప్రయత్నము

బ్రిటిషువారు ముందుగనులు నాటిన ప్రదేశములో చిక్కుకొని అచ్చటనుండి బయటపడుటకై రెండుచోట్ల సందు చేసికొని, ఆ రెండుచోట్లకు మధ్య నున్న 10 మైళ్ల ప్రదేశమును జర్మను లాక్రమించియుండిరి. ఇంకను జర్మను లచ్చటనే స్థిరపడియున్నారు జర్మనులనేవి లచ్చటనుండేనే పడమటి నుండి సప్లయిలు వచ్చుటకు దగ్గర.

యుద్ధరంగమునదాటి పడమరకు పోయిన్నాన్ని బ్రిటిషుటాంకులు యుద్ధరంగమునకు రచ్చు జర్మనుసప్లయిమార్గమును అరికట్టుటకు ప్రయత్నించుచున్నవి జర్మను టాంకులను యుద్ధరంగమునుండి తూర్పుగా పోయి బ్రిటిషు సప్లయిమార్గమును నిరుపయోగ మొనరించుటకు పాటుపడుచున్నవి. కాబట్టి టాంకులు యుద్ధరంగములో జరుగు పోరులోనే చిక్కియుండి యుద్ధరంగము దాటిపోవుటలేదని తలచుట పొరపాటు. చాలాదూరము ప్రయాణము చేయగలుగుటకై ఈ టాంకులు పెట్రోలు నీరు సమృద్ధిగా తీసికొనిపోవుచున్నవి.

సప్లయిమార్గ రక్షణయే విజయమునకు కీలకము

సప్లయిమార్గములను రక్షించుకొను భారము బ్రిటిషువారికిని, జర్మనులకును సమముగానున్నది. ఈ కార్యమును ఎవరు నిర్వహింపగలిగిన, వారు విజయమందగలరు. బ్రిటిషువారికి విజయావకాశమున్నదని మాత్రము ప్రస్తుతము చెప్పవచ్చును."

బీర్‌హాకీం సమీపంగా జర్మను సప్లయిలు పోవుటలేదు

ఉత్తరమున గజాలాకును, దక్షిణమున బీర్‌హాకీమునకును మధ్యగల మందుగనులప్రదేశమునుండి బయటపడి అచ్చట జర్మనులు వశపరచుకొన్న, పైన తెలిపిన 10 మైళ్ల స్థలముతో తృప్తిపడక ఆ వరుసలో బీర్‌హాకీము సమీపమువరకు ఆక్రమించిరనువార్త సత్యేతరమని లండనులోని బ్రిటిషు ప్రభుత్వాధికారులు చెప్పగలు చున్నారు పశ్చిమమునుండి ఆ 10 మైళ్ల ప్రదేశము మీదుగానే జర్మనులు సప్లయిలు పంపుచున్నారు గాని బీర్‌హాకీము సమీపమునున్న స్థలముమీదుగా వారి సప్లయిలు పోవుట లేదు. ఉత్తరమునుండి జర్మనులు బీర్‌హాకీము సమీపమువరకు త్రోసికొని రాలేదనుట కిది నిదర్శనము.

టాంకులదాడి అనంతరం కాల్బలములదాడి . . .

నైట్సుబ్రిడ్జిపైన అచ్చ జర్మను టాంకుదళముల దాడి విఫలమైన తర్వాత జర్మన కాల్బలములు టాంకులు కలసి దాడి గావించెను గాని బ్రిటిషు ఫిరంగుల గురికితట్టుకొన జాలక శీఘ్రముగా పరువుపెట్టెను.

నైట్సుబ్రిడ్జికి ప్రతిగా జర్మనుసైనికస్థావరము

రాయిటరు విలేఖరి వృత్తాంతము.—

"నైట్సుబ్రిడ్జి బ్రిటిషు బలమునకు స్థావరముగా నున్నది అదివిధముగానే జర్మన బలమునకు స్థావరముగా ఒకచోటను జర్మన సేనాని రోమెల్‌గారు ఏర్పాటు చేసికొనిరి ఇచ్చట టాంకు విధ్వంసకఫిరంగులు ఫిరంగులను విశేషముగా గలవు.

నైట్సుబ్రిడ్జికి పశ్చిమమున ఘోరయుద్ధము జరుగును

ఈ స్థావరము నైట్సుబ్రిడ్జికి పశ్చిమమున నున్నది. ఇచ్చట స్థిరపడి, నైట్సుబ్రిడ్జికి పశ్చిమమునున్నప్రాంతములో ఘోరముగా యుద్ధము సాగించుటకు రోమెల్‌గారుయత్నిస్తలసుచున్నారు.

పైశాచిక రంగంచుట్టు నేడు మరల టాంకుయుద్ధము కొనసాగినది. ఉభయపక్షములును బలములను సమకూర్చుకొని గొప్ప యుద్ధమునకు సిద్ధముగా నున్నారు.

హర్షాటు పట్టుపడుటవల్ల బ్రిటిషువారికి ప్రయోజనము

బీర్‌హాకీంపై జర్మనుదాడి విఫలమగుటతప్పనేటి యుద్ధవార్తలలో మిగత విశేషములన్నియు నైట్సుబ్రిడ్జి ప్రాంతమునకు సంబంధించినవే ఈ ప్రాంతంలో నైట్సుబ్రిడ్జికి 6 మైళ్ల దూరమున తమకు పట్టుబడిన హర్షాటునుండి బ్రిటిషు సైనికదళములు బయలుదేరి జర్మను సప్లయిమార్గమును ఆటంకపరచుచున్నవి.

బ్రిటిషుజాగ్రత్త

తమటాంకులను యెక్కువగా వ్యయపరచకుండ వీలైనన్ని జర్మనుటాంకులను శిథిలమొనరించుట బ్రిటిషుప్రయత్నమైయున్నది కనుక సుస్థిరమును సురక్షితమును అగు జర్మను సైనికస్థావరములను పట్టుకొనుటకై విశేషముగ టాంకుదళములను ప్రస్తుతము బ్రిటిషువారు పంపుటలేదు. కొంతకాలమైనతర్వాత గాని ఈ కార్యమునకు పూనుకొనరు.

విశేషమగు శత్రునష్టము

నైట్సుబ్రిడ్జిప్రాంతమునకు జర్మనులు, ఇటాలియనులు తెచ్చిన టాంకు సాయుధశకటముల దళముల ప్రదానభాగములో సగమువంతు నాశనమైనది ఇచ్చట యుద్ధరంగముయొక్క వైశాల్యము 40 చదరపు మైళ్లు. బ్రిటిషు ఫిరంగి సైనికదళములకు సహాయముగా బ్రిటిషు భారతీయ కాల్బలములును కలవు"

అబద్ధపువార్త

10 వ భారతీయ మోటారు డివిజను అధిపతిని పట్టుకొనినట్లు జర్మనులు చేసినప్రకటనలో సత్యములేదనియు, ఆ సైనికడివిజను లిబియాలో పోట్లాడుటలేదనియు బ్రిటిషు ప్రభుత్వాధికారులు తెలిపిరి.

జర్మను ప్రకటన

బర్లిను, జూన్ 8.—

లిబియాలో భయంకరమగు పోరాటము జరుగుచున్నదని తప్ప జర్మను ప్రకటనలో వివరము లేవియులేవు

నెబాస్టపూలు

(1)

యుద్ధరంగ మగుచున్నది

ఉభయసేనల సంసిద్ధత

లండను, జూన్ 7:—

సెబాస్టపూలునద్ద యుద్ధము ప్రారంభమైనదనియు త్వరలో చాలా ముమ్మరము కావచ్చునినియు) ఉభయసేనలు స్వరక్షణమును దాడి పటుత్వమునకుగూడ ఏర్పాట్లుచేసికొని సిద్ధముగా నున్నవనియు అన్నాలిస్టు పంపిన వృత్తాంతములో కలదు.

రష్యను ప్రకటన

మాస్కో, జూన్ 8 —

రష్యను ప్రకటనలో ఇట్లున్నది:—

"సెబాస్టపూలు రంగంలో యుద్ధము ప్రారంభమై ఇది మూడవదినము. శత్రుసైనికదాడులను మరలించితిమి శత్రువుకు విశేషమగు నష్టము కలిగెను."

లెనిన్గ్రాడురంగములో జర్మను అపజయము

రష్యను రేడియో ప్రకటన.—"లెనిన్‌గ్రాడు రంగములో యుద్ధము తీవ్రతవహించినది. జర్మనులు భీకరముగా దాడులు ప్రారంభించిరి. కాని అన్నియు విఫలమైనవి."

కాలినిను రంగము

రాయిటరు విలేఖరి వృత్తాంతము.—"కాలినినుకు అతిసమీపమునకు జర్మను సేనలువచ్చినట్లు ఇటాలియనురేడియో తెలిపిన వార్త అబద్ధము. 75 మైళ్ళనైరుతిగా నున్న రెజెవును జర్మనులు చేరుకొనిరి. అంతకు తప్ప విశేషములేదు. కాలినినుకు చుట్టుప్రక్కల విస్తారమగు ప్రదేశములో నున్న రష్యనులబలము ఏపాటిదియని తెలిసికొనుటకై జర్మనుసేనలువచ్చుచున్నవి. ఒక్కొక్కప్పుడు ఒకమూర్తి జర్మను కి విజయనే వచ్చుచున్నది. రచ్చినపుడెల్లను దెబ్బతిని జర్మనుసేనలు వెడలిపోవుచున్నవి. కాలినినుకు పడమరనున్న ప్రదేశములో స్థిరపడియున్న రష్యనులు ఏనిమిషమునైనను జర్మనులపై విజృంభించుట కవకాశములకలదు."

సిడ్నీ, న్యూకాజిల్‌పైన శతఘ్ని ప్రయోగము

శత్రుజలాంతర్గామి చర్యవల్ల స్వల్ప నష్టము

సిడ్నీ, జూన్ 8.—

న్యూకాజిల్, సిడ్నీ నీరులమీద సోమవారం వేకువన శతఘ్నిప్రయోగము జరిగినది. బహుశా శత్రుజలాంతర్గామి చేసినపని అది. నష్టము, జనహాని అల్పము.

అధికార ప్రకటన

లండను, జూన్ 8 —

ఆస్ట్రేలియాలోని, మిత్రమండలి ప్రధాన కార్యాలయంవా రిట్లు ప్రకటించిరి

శత్రు జలాంతర్గాములు అల్లరి దాడిజరిపి, సిడ్నీ, న్యూకాజిల్‌పైన శతఘ్నులను కొద్దిగా ప్రయోగించినవి. అందువల్ల ఫలితమేమీ శత్రువుకు కలగలేదు. ఆదివారం నడిరాత్రియైన కొంత సేపటికి సిడ్నీలోను, న్యూకాజిల్‌లోను మొదటిసారి హెచ్చరికలు మోగినవి. జపాను జలాంతర్గాములు కొద్దిగా శతఘ్నులు ప్రయోగించినవి. ఆరెండు నగరములలోను తక్షణం దీపాలుఆర్పివేయబడెను. ప్రజలు భీతిగాని, అనవసరముగా ఆందోళనగాని చెందలేదు

రెండో రంగస్థాపన

10 లక్షలసేన దూకనున్నదని ఛేజరు సూచన

లండను, జూన్ 8.—

"మనము మనచరిత్రలో అత్యంత విషమస్థితికి సమీపించుచున్నాము. మనప్రాణం ఒడ్డుచున్నాము. త్వరలోనే, మనసేన 10 లక్షలమంది రెండోరంగం దూకనున్నారు. ఇది నా వ్యక్తిఅభిప్రాయము." అని కార్డిఫ్ దగ్గర ఎట్లైలో కెప్టన్ ఆయన్ ఛేజరు యం.పి. ఇవాళరాత్రి ఉపన్యసిస్తూ చెప్పెను

పండిత నెహ్రూ మహాత్మునితో సంభాషించుట

బొంబాయి, జూను 9.—

పండిత జవహర్‌లాలుగారు సేవాగ్రామములో గాంధిమహాత్మునితో ప్రస్తుత రాజకీయస్థితి, దొరతనపువారిపద్ధతి, సంయుక్తరాష్ట్రాలలో కాంగ్రెసువారిని చాలామందిని అరెస్టుచేయుట వారిజనపత్రికలో యిటీవల వెలువడిన మహాత్ముని వ్యాసములు మొదలైన అనేకవిషయములను గురించి సంభాషించారని తెలిసింది.

నోటీసులు

ఏలూరు మునిసిపల్ హైస్కూలులో III ఫారము, IV ఫారములలో ప్రవేశించు బ్రాహ్మణేతర బీద విద్యార్థులు ఎవరు మండుగురకు ॥ చెలసాని అంజనేయులు గారి వల్ల ఉచితముగా భోజన వసతులు ఏర్పాటు చేయబడును గాన జూన్ 15-వ తేదీ లోపల యీ క్రిందివారికి దరఖాస్తులు పంపుకోవలెను.

హెడ్ మాస్టరు,
మునిసిపల్ హైస్కూలు, ఏలూరు.

ది కామన్‌వెల్తు ఆస్యూరెన్సు కంపెనీ లిమిటెడ్, పూనా.

ఇందుమూలముగా తెలియజేయునదేమనగా 1938 ఇన్సూరెన్సు చట్టము, (1942) సవరణచేయబడిన (1939) ఇన్సూరెన్సు రూల్సు అనుసరించి ఈ దిగువ కార్యక్రమము కొరకై ది 1942 సం॥ సెప్టెంబరు 20-వ తేదీ ఆదివారం, సాయంత్రం 3 గంటలకు, కంపెనీ రిజిస్టర్డు ఆఫీసునందు (కామన్‌వెల్తు బిల్డింగ్సు, 980 సదాశివ పేట్, పూనా) ఈ కంపెనీ పాలసీదారుల వార్షిక సమావేశము జరుపబడును:—

(1) ముగ్గురు పాలసీహోల్డర్ల డైరెక్టర్లను ఎన్నుకొనుటకు:—

ఈ సమావేశమునకు హాజరు కాదలచిన ప్రతి పాలసీదారుడును, ప్రవేశపు సర్టిఫికెటుకై కంపెనీకి దరఖాస్తు చేసుకొనవలెను. అట్టి దరఖాస్తులు, సమావేశము జరుగు తేదీకి రెండు మాసములు ముందుగానే కంపెనీ రిజిస్టర్డు ఆఫీసునకు చేరవలెను. ఓట్లు స్వయముగా గాని లేక ప్రాక్సీ ద్వారా గాని యివ్వవచ్చును. ప్రాక్సీగా నియమించు పత్రము, పాలసీదారుని పేరిట, నిర్ణీత ఫారమునందు వ్రాతపూర్వకముగా నుండవలెను. సదరు పత్రమును, సమావేశము జరుగు తేదీకి ఒకమాసము ముందుగా ఈ కంపెనీ ఆఫీసులో దాఖలుచేసికొనవలెను. యే పాలసీదారుడును, తను యెన్ని పాలసీలు కల్గియున్నను ఒక్క ప్రాక్సీకన్న యెక్కువ నియమింప గూడదు. ఈ కంపెనీచే జారీ చేయబడి ఎన్నిక కాలమునకు కనీసము ఆరుమాసముల క్రితము నుంచి అమలులో నున్న జీవితభీమా పాలసీలు కల్గియున్నవారు మాత్రమే ఈ ఎన్నికయందు ఓటుచేయుట కర్హత గల్గియుందురు.

పాలసీహోల్డర్ల డైరెక్టరు యోగ్యత

(1) పాలసీహోల్డర్ల డైరెక్టరు యెన్నికకు యెప్పైనదీగా గాక, తన స్వంతమునకు ఈ కంపెనీచే జారీచేయబడిన ఒకటి లేక యెక్కువ పాలసీలు కల్గియున్నవారు మాత్రమే అర్హులు.

(2) ఎన్నిక తేదీముందు తేదీకి, ఆపాలసీ లేక పాలసీలచే భీమా చేయబడిన మొత్తము, దానికి లేక వాటికి సంబంధించియున్న యే బోనసులు గాని కల్పుకొని మొత్తము రూ. 3,000/-లకు తగ్గియుండకూడదు. లేక పాలసీ లేక పాలసీల యూన్యూటీ మొత్తము సంవత్సరమునకు రు. 250/-లకు తగ్గకూడదు.

(3) ప్రతి పాలసీయు కనీసము మూడు సంవత్సరములనుంచి అమలునందుండవలెను. పాలసీహోల్డర్ల డైరెక్టరు పదవికి అర్హతి గలిగియుండి సదరు పదవి స్వీకరింపసిద్ధముగా నుండువారి వద్దనుంచి దరఖాస్తులు కోరబడుచున్నవి. సదరు దరఖాస్తులు సమావేశము జరుగు తేదీకి కనీసము రెండు నెలలు ముందుగా కంపెనీ రిజిస్టర్డు ఆఫీసునకు చేరులాగున రిజిస్టర్డు పోస్టుద్వారా పంపుకొనవలెను. దరఖాస్తులు ఇంగ్లీషులో గాని లేక బొంబాయి ప్రాంతములోని ప్రధాన భాషలో గాని వ్రాయవలెను. దరఖాస్తుదారుడు తన దరఖాస్తునందు పూర్తిపేరు, అడ్రస్సు పాలసీనెంబరు లేక నెంబర్లు, భీమా చేయబడిన మొత్తము మొదలైనవి విపులముగా తెలుపవలెను.

డైరెక్టర్లబోర్డువారి అనుమతిని
పూనా 30-5-42 } యల్. బి. భోపత్‌కర్,
మానేజింగ్ డైరెక్టర్.

మనవి

సమస్త ఆయుర్వేద ఔషధములకు ఖ్యాతిగాంచిన నిలయం.

శ్రీ సంజీవిని ఆయుర్వేద ఫార్మసి,

హెడ్ ఆఫీసు, భీమవరం ప॥గో॥ (రిజిష్టర్డు)

క్యాటలాగు ఉచితము.

రోజాపుష్పలేహ్యం

మధురమయినది. మలబద్ధము, అజీర్ణము, గర్భవాయువు, మూలవ్యాధి మొ॥ వాటిని హరించి కాలవిరేచనమును చక్కగా కలిగించును. 15 తులాడబ్బి రు 0-10-0 వి.పి. చార్జి రు 0-7-0

పి. శి. ఏ. అండు కంపెని, No. 2 ఆయుర్వేదసమాజం, పెరిదేపి, నెల్లూరుజిల్లా.

ఆంధ్రదేశ వార్తలు

రేపల్లె

జూన్ 5:—రేపల్లెతాలూకా కాంగ్రెసు సంఘసభ్యులు నిన్న సమావేశమై శ్రీ తంగిరాల పిచ్చయ్యశాస్త్రిగారిని ఏకగ్రీవముగ కార్యదర్శిగ ఎన్నుకొనిరి. (స్వ. వి.)

చిత్తూరు

జూన్ 7:—చిత్తూరులో కాంగ్రెస్ వాదులును, వర్తక ప్రముఖులును నైన శ్రీ పొట్టి ఆభ్యాదుశెట్టిగారు తన కొమార్తె శ్రీమతి సౌభాగ్యవతి రెడ్డియమ్మయను కన్యకు గోపిశెట్టిపాళెం వాస్తవ్యులు శ్రీ పెద్దన్నశెట్టిగారి కనిష్ఠ కుమారుడు శ్రీ సంగరాజుగుప్తగారికిచ్చి యీదినము చిత్తూరులో కన్యకాపరమేశ్వరి ఆలయమందు వివాహము జరిపిరి. (స్వ. వి.)

మండూరు

తెనాలి, జూన్ 5—

తెనాలితాలూకా మండూరు గ్రామంలో 1 పెంకుటిల్లు 9 పూరియిండ్లు వడ్లపురుసున్నాఅగ్ని ప్రమాదమువలన దగ్ధమైనవి. యీసందర్భములో 1000ల కరెన్సీనోట్లున్నూ ఆయుర్వేద వైద్యుని గృహములో షుమారు 1000ల విలువగల ఆయుర్వేదౌషధములున్నూ దగ్ధమైనట్లు తెలియుచున్నది. (స్వ. వి.)

వినుకొండ

జూన్ 5:—యిచ్చట స్థానిక సూర్కిల్ డిప్యూటి యిన్‌స్పెక్టరుగానైన శ్రీ చందా సూర్యనారాయణపంతులు బి. ఎ., యల్. టి. గారిని అనంతపురంజిల్లా గుత్తికి బదిలీ చేసిరి. వీరస్థానే గుంటూరునుంచి జి. సత్యనారాయణగారిని సూర్కిళ్ళ డిప్యూటి యిన్‌స్పెక్టరుగా యిక్కడికి బదలాయించిరి. (స్వ. వి.)

విజయనగరం

జూన్ 6:— చెన్నరాష్ట్ర సహకార సంఘముల రిజిస్ట్రారు డబ్ల్యు. యస్. సత్యనారాయణగారు మొన్నటిదినం విజయనగరం కేంద్ర సహకార బ్యాంకు, ఖద్దరు వడుకు, నేత సహకారసంఘము, నేత ఉత్పత్తి విక్రయసహకారసంఘముల పక్షమున రిజిస్ట్రారువారికి స్వాగతము లివ్వబడెను. సాయంకాలం కేంద్ర సహకార బ్యాంకు ఆవరణలో ఉపాహారవిందు జరిగెను. శ్రీమతి కమలా సత్యనారాయణగారు కూడ విచ్చేసిరి. (స్వ. వి.)

తెనాలి

జూన్ 5:— తెనాలిలో డిప్యూటి కలెక్టరుగానున్న శ్రీ. యి. వీరభద్రప్పిళ్లెగారు చెంగల్పట్టుకు బదిలీ గాబడిన సందర్భంలో వారిస్థానే తిరిగి శ్రీ. పి. శివశంకరంపిళ్లెగారు వచ్చి చార్జి తీసికొనిరి. తెనాలిలో మునిసిపల్ హెల్త్ఆఫీసరుగానున్న శ్రీ. బి. పట్టాభిరామరెడ్డిగారు ఒంగోలునకు బదిలీ గాబడిరి. తెనాలిలో సర్కిల్ ఇన్‌స్పెక్టరుగా నున్న సయ్యద్ అహమ్మద్ సాహెబుగారు భద్రాద్రికి బదిలీ గాబడిన సందర్భంలో వారిస్థానే శ్రీ. కె. వీరభద్రరావుగారు వచ్చి చార్జి తీసికొనిరి. (స్వ. వి.)

వెనుకొండ

జూన్ 6:— ఈతాలూకా హెల్తుఇన్‌స్పెక్టరుగా నుండిన శ్రీ డి. జగన్నాథం నాయుడుగారిని, కాకినాడకు స్పెషల్ న్యూటికి మార్చినట్లు ఉత్తర్వులు వచ్చినవి.

ఈ యూరియందు బాబయ్య ఉరుసు ఈ నెల 22 వ తేదీనుండి ప్రారంభ మగును. 26 వ తేదీ గంధము పూజ.

ఈ తాలూకా వ్యవసాయాభివృద్ధికమిటీ కార్యనిర్వాహక సంఘసభ్యుడు కీ॥ శే॥ శ్రీ పామర్తి బయ్యుపరెడ్డిగారిస్థానే వారి కుమారులు శ్రీ పి. సూర్యనారాయణరెడ్డి బి. ఎ. గారు నియమింపబడిరి. (స్వ. వి.)

బరంపురంలో నీటికరవు

మునిసిపాలిటి తీర్మానం

బరంపురం, మే 5:—

బరంపురం మునిసిపలు సంఘము వారు నిన్నటిదినం సమావేశమై నగరమునకు త్వరలో ఏర్పడగల నీటి కరవునురించి చర్చ సలిపిరి. రిజర్వాయరులో 6 అడుగులనీరు మాత్రమే యున్నదనియు ఈ నీరు ఈనెల 9 వ తేది వరకు మాత్రమే వచ్చునని యు తెలుపబడెను. సురాజ లేక రస్సులకొండ రిజర్వాయర్లనుండి స్టోరేజి టాంకికి నీరు సప్లయి చేయవలయునని కలెక్టరును కోరుచు మునిసిపలు సంఘమువారొక తీర్మానం గావించిరి.

సర్ విజయాగారికి సన్మానపత్రము

గంజాం కోరాపుట్టి ఆంధ్రమహాసభకు రానున్న సర్ విజయాగారికి స్వాగతపత్రము సమర్పింప మరియొక తీర్మానం గావింపబడెను. (స్వ. వి.)

ఏలూరు నీటి సప్లయి డ్రైనేజీలు

(11)

ప్రభుత్వము సమగ్రమగు స్కీములను మంజూరుచేయుట

మొత్తము ఖర్చు 20 లక్షలగును

(స్వకీయవిలేఖరి)

ఏలూరు, జూన్ 5:—

ఏలూరు పట్టణమునకు మంచినీటి సప్లయి సమృద్ధిగ నుండుటకు సమగ్రమైన నీటిసప్లయి స్కీము నొకదానిని, పట్టణమున కంతికూ సమగ్రమైన డ్రైనేజీస్కీము కొకదానిని, ప్రభుత్వమువారు మంజూరుచేయుచూ ఉత్తర్వులొసంగియున్నారు. ఈరెండు స్కీముల ఖర్చు సుమారు 20 లక్షల రూపాయలు అగునని తెలియుచున్నది.

నీటిసప్లయి స్కీము

నీటిసప్లయి స్కీమును ప్రభుత్వమువారు మరుభాగములుగ విభజించిరి. 1. ఇప్పుడున్న రెండుపంపుల చెర్వులుకాక, మూడవ చెర్వు నొకదానిని (దానినైశాల్యము సుమారు ప్రస్తుతపు రెండుచెరువులయంత యుండును) నిర్మించుట. 2. ఇప్పుడున్న రిజర్వాయరు కాక మరొకదానిని నిర్మించుట 3. నీటిసప్లయిని విస్తరణము చేయుట 4. ప్రస్తుతమున్న సప్లై స్కీములో కొన్ని పాతగొట్టముల తీసివేసి, అంతకన్న పెద్దగొట్టములు ఏర్పరుచుట 5. గాటరువర్కునందలి ప్రస్తుత ఆవిరి ఇంజనులు తీసివేసి ఎలెక్ట్రిక్ పంపులు ఏర్పర్చుట. పరిలో ఎలక్ట్రికు పంపులు అమర్చు భాగము మొదటరకే ప్రభుత్వమువారిచే అంగీకరింపబడి, పనిమొదలుచుచుబడుచున్నది.

ప్రస్తుతమున్న చెరువుల గట్లనుండి నీరు కారిపోకుండునట్లు వానిని సిమెంటు చేయవలెనని ఇదివరలో ఆలోచింపబడెను. గాని అది అనవసరమని, అందులకు బదులుగా ప్రస్తుతచెరువు త్రవ్వుటయే లాభకరమనిపించబడినది.

ఈ స్కీము అంతటికి 7 లక్షల 55 వేల రూపాయలు ఖర్చగును. ప్రతిసంవత్సరము సంరక్షణ ఖర్చు రు 80700 అగును. 1170 టన్నుల కాస్టు ఐరన్ పైపులు, 91 టన్నుల ఉక్కు అవసరమగును. క్రొత్త పంపుల చెరువు నిర్మించుట వెంటనే మ్యునిసిపాలిటీవారు ప్రారంభింపవచ్చును. ఇందులకు రు 1,70,000 ఖర్చు అగును. 165 టన్నుల పైపులు అవసరమగును. మిగతా స్కీము ప్రస్తుతము ఆపుదలచేసి యుంచవలెను.

డ్రైనేజిస్కీము

పట్టణమునకు సమగ్రమైన డ్రెయినేజీ స్కీము ప్రభుత్వమువారు పరిశీలించి అంగీకరించుచున్నారు. దీని నిర్మాణమునకు రు1,20,7000 ఖర్చును, ప్రతి సంవత్సరము సంరక్షణఖర్చు రు 16000లున్నూ అగును. ఈఖర్చు సగము గవర్నమెంటు గ్రాంటు, సగము అప్పుపద్ధతిక్రింద మ్యునిసిపాలిటీవారు భరించుట కంగీకరించినారు. మ్యునిసిపాలిటీ ఆర్థికస్థితిపరిశీలింపగా, ఈఖర్చయము భరించుటకు, తరువాత ఆరుణము తీర్చుటకునూ, కాస్సులకు తావుకు యున్నదనియు, ఇందు నిమిత్తము క్రొత్త పన్నులు వేయనవసరము లేదనియూ తెలియుచున్నది.

ఏలూరు సాహిత్యమండలి

విడాకుల నాటకప్రదర్శనం

ఏలూరు, జూన్ 4:—

ఏలూరు సాహిత్యమండలి తరపున మొన్న రాత్రి దివ్యజ్ఞానసమాజమందలి కళామందిరమందు, శ్రీ గుళ్లపల్లి నారాయణమూర్తిగారిచే రచింపబడిన 'విడాకులు' యను నాటకప్రదర్శనము గావింపబడెను. నాటకమునకు, నూతన ఫక్కీని రంగస్థలఏర్పాట్లు మొదలగునవన్నియు శ్రీ సోమంచి యజ్ఞన్నశాస్త్రి (ఫిల్మీ-ఆల్ ఇండియా రేడియో) గారిచే గావింపబడె. నుసాటకము, సర్వాంగసుందరముగ నుండి పాఠకుల మన్ననకు పాత్రమయ్యెను.

ఈ నాటక మింత జయప్రదముగ ప్రదర్శింపబడుటకు కారకులైన శ్రీ శాస్త్రిగారి గౌరవార్థము నేటిసాయంకాలం మిత్రులచే అల్పాహారవిందు గావింపబడెను. (స్వ. వి)

రాజమండ్రి తాలూకాకాంగ్రెసు సంఘము

రాజమండ్రి, జూన్ 6:—

పై సంఘసభ్యులు నిన్నటిదినం సీతానగరంఆశ్రమంలో సమావేశమై కాంగ్రెసు పిరన్నగారిని అధ్యక్షులుగ ఎన్నుకొనిరి. శ్రీ సి. రాజగోపాలాచారిగారి ప్రచారమును ఖండించుచు ఒకతీర్మానము గావించిరి. (ఒ. వి.)

చిత్తూరుజిల్లా సోవియటు చైనామిత్రమండలి సభ

మదనపల్లిలో సమావేశం

(స్వకీయవిలేఖరి)

మదనపల్లి, జూన్ 7:—

ప్రపంచశాంతిని నాశనము చేస్తూవున్న ఫ్యాసిస్టు రాజ్యాలను ధైర్యసాహసాలతో ఎదుర్కొంటూవున్న రష్యా చైనాల ఎడ చిత్తూరు జిల్లాతరపున సానుభూతిని తెలియజేయడానికై నిన్నటిదినం గాంధిమైదానంలో చిత్తూరుజిల్లా సోవియట్, చైనా మిత్రమండలిమహాసభ జరిగెను.

అధ్యక్షపీఠానికి ఆహ్వానించబడిన శ్రీమతి పార్వతి కుమారమంగళంగారు రానందున, ఆనంతపురంవాస్తవులైన శ్రీ విద్వాన్ విశ్వంగారు రధ్యక్షత వహించిరి.

ఉదయమున జిల్లాగేట్ల సమావేశమున్ను, సాయంకాలము ఏడుజతల ఎడ్లబండిలో అంతర్జాతీయ జెండాయొక్క మెరవణియు జరిగెను.

శ్రీ పి. తిమ్మారెడ్డిగారు అంతర్జాతీయ జెండాను ఉచ్ఛ్రయణము గావించిరి.

ఆంధ్రరాష్ట్రకాంగ్రెసుసంఘపు సంయుక్త కార్యదర్శి శ్రీ నీలం సంజీవరెడ్డిగారు సమావేశాన్ని ప్రారంభించిరి.

చిత్తూరుజిల్లా బోర్డుప్రెసిడెంటు శ్రీ టి యస్. రామకృష్ణారెడ్డిగారు రష్యా చైనా యెడల సానుభూతిని ప్రకటించుచు ఉపన్యసించిరి.

ఆ. భా. రై. సంఘపు కోశాధ్యక్షుడు, శ్రీ ఆర్. నరసింహారెడ్డిగారు శ్రీ ఖాసీంగారు (తిరుత్తని) ఉపన్యసించిరి.

శ్రీ విశ్వంగారు మాటలాడుచూ రష్యా దేశపు రాజ్యపరిపాలనా సౌకర్యములను వివరించి, చైనావారిటీవల స్వాతంత్ర్యమును కోరి దీక్షతో చేయుచున్న సమరమును గూర్చి చెప్పిరి.

రష్యా చైనాదేశములయెడ సానుభూతిని ప్రకటించుచును, నాజీ ఫ్యాసిస్టురాజ్యాల ఓటమిని కోరుచు తీర్మానములు ఏకగ్రీవముగ ఆమోదింపబడెను. శ్రీ డి. సీతారామయ్యగారు అభివందనము లర్పించిరి.

ఇంపీరియలు బ్యాంకి ద్రవ్యాపహరణంకేసు విచారణ

బరంపురం, జూన్ 5:—

ఇంపీరియలుబ్యాంకి బరంపురం బ్రాంచిలో జరిగిన ద్రవ్యాపహరణం సందర్భమున తేలబడిన మొదటి కేసులో తీర్పుఇవ్వబడెను ఈ సందర్భంలో తేలబడిన రెండవకేసు విచారణ చేటిదినము గంజాం ఆడిషనలు సెషన్సు జడ్జి జె. ఇ. మెహర్‌గారియెదుట ప్రారంభమయ్యెను.

ఈ కేసులో మాజి సబ్ అకౌంటెంటు వి. యస్. వెంకటేశ్వర్లు, హెడ్ కాషియరు, కె. వి. రాఘవరావు, ఎస్. వి. సూర్యనారాయణగార్లు ముద్దాయిలుగ నున్నారు.

భీగవాన్‌పాడి అనువారి అకౌంటులనుండి రూడువేల రూపాయలు అక్రమముగ విత్‌డ్రా చేసినది నేరపు సారాంశమైయున్నది. (స్వ. వి.)

అమృతలూరులో దారుణహత్య

తెనాలి, జూను 5:—

తెనాలితాలూకా అమృతలూరు గ్రామంలో 22 సంవత్సరముల వయస్సుగల కొత్తపల్లి అచ్చయ్యఅను కమ్మయువకుడు చాపల కాపలానిమిత్తం పాలెచెరువు కట్టమీద పడుకొనియుండగా ఎవరో అర్ధరాత్రివేళ వచ్చి కత్తితో పొడిచివుంచిరి. ఈ విషయము తెనాలిపోలీసువారికి తెలిపినమీద బి. వి రాజు సబ్‌ఇన్‌స్పెక్టరుగారువెళ్లి యీ సందర్భంలో నలుగురిని అరెస్టుగావించి సబుజైలులో నుంచిరి. కేసు విచారింపబడుచున్నది. (స్వ. వి.)

నందికొట్కూరు రైతులకు శిక్ష

కర్నూలు, జూను 6:

నందికొట్కూరు తాలూకా మిడుతూరు పోలీసు చెరుకుచెర్ల గ్రామమునకు చెందిన జగం తిప్పయ్య అను రైతు సంఘ సభ్యునిపై దేశరక్షణ నిబంధనల క్రింద చెరుకుచెర్ల, రోల్లపాడు గ్రామ రైతులను ఫిబ్రవరినెల 15 మరియు 18 తారీఖుల మధ్య భూమిశిస్తు యివ్వకూడదని ప్రచారము చేసినాడని తేలబడిన కేసులో కర్నూలు సబుడివిషనల్ ఫస్టుక్లాసు మేజిస్ట్రేటుగారు శ్రీయుత టి ప్రభాకరరావుగారు మొన్నటిదినం తీర్పు చెప్పుచు ముద్దాయికి ఒక సంవత్సరం కఠిన శిక్ష విధించిరి. (స్వ. వి.)

బందరులో రాత్రిపూట ఫిరంగి గుండు

వ్రేల్చుటను మునిసిపలుసంఘం ఆపివేయుట

బందరు, జూన్ 6:—

నిన్నసాయంకాలము జరిగిన బందరు మునిసిపల్ కౌన్సిలువారి స్పెషల్ మీటింగునందు ప్రతిదినము రాత్రిపూట 8 గంటలకు వేయబడు ఫిరంగిని జిల్లామేజస్ట్రేటు, ఏ. ఆర్. పి. ఆఫీసర్ల ఉత్తర్వుల ప్రకారం ఈ రోజునుండి ఆపుదలచేయుటకు కౌన్సిలువారు తీర్మానించిరి. మధ్యాహ్నం 12 గంటలకు మామూలుగా ఫిరంగివేయుదురు. (స్వ. వి.)

సైనికులని చెప్పి ప్రజలను మోసగించుట

ఇరువురి యువకుల అరెస్టు

నిడుబ్రోలు, జూన్ 6:—

పి. రాజారావు, జి. చెన్నుఅనువారలు సైనికదుస్తులు ధరించి రేటూరు కాకమాను గరికపాడు ప్రాంతముల గ్రామాదులకు వెళ్లి మిలిటరి సిబ్బంది రిజర్వుపోలీసువారు వచ్చుచున్నారనియు వారికి అన్న ఖర్చులు గ్రామస్థులవద్ద వసూలుచేయుమని జిల్లాకలెక్టరుగారు ఆర్డరు యిచ్చిరని చెప్పుచూ కొట్టు 1 కిరాణా 1-0-0 చొప్పున సుమారు రు 30/- లంచాలు వసూలు చేసినట్లు గరికపాడు మునసబుగారు పోలీసువారికి తెలియపర్చగా పొన్నూరు పోలీసు సబ్ యిన్‌స్పెక్టరు ఆశీర్వాదంగారు వెళ్లి ఇరువురిని అరెస్టుచేసి తీసుకవచ్చి సబ్‌జైలులో వుంచిరి. (స్వ. వి.)

నంద్యాల తాలూకాలో కలరా

నంద్యాల, జూను 6:—

యీచటి టౌన్కు ప్రాంతమున యింకను ప్రతిరోజు రెండు, మూడు కలరాకేసులు రిపోర్టు అగుచున్నవి. యీ పురమున కలరా ప్రారంభమైనదాటినుండియు నేటివరకు 153 రకు కలరావ్యాధిగాలి, అందు 51 మంది మరణించిరి. మునిసిపాలిటీవారు గొనుచున్న నిరోధచర్యల ఫలితముగా కలరావ్యాధి త్వరలో నిరోధింపబడగలదని నమ్మబడుచున్నది.

జూన్ 6:— నంద్యాల తాలూకా కాంగ్రెసుసంఘ. సమావేశము శ్రీయుత కాశిరెడ్డి దయానందరెడ్డిగారి అధ్యక్షతను నిన్నటి సాయంత్రమున నిచట జరుపబడెను.

యీ దిగువవారిని యీ సంవత్సరమునకు కార్యనిర్వాహకవర్గముగా నెన్నుకొనిరి.

శ్రీయుత రాచంశెట్టి శివప్పగారు, అధ్యక్షులు; శ్రీయుత కాశిరెడ్డి దయానందరెడ్డిగారు, కార్యదర్శి; జనాబ్ మంషేర్‌బేగ్ సాహెబు బహదూర్, శ్రీయుత రాజంరెడ్డి రామిరెడ్డిగార్లు సభ్యులు.

శ్రీయుతులు కాకనూరు బూసిరెడ్డి, తిమ్మాపురం సుబ్బారాయుడు, పన్నలపు శేషారెడ్డి, యరబోలు సుబ్బారెడ్డి, కరణం మహాదేవరావుగార్లు సలహా సభ్యులుగా ఎన్నుకొనబడిరి. (స్వ. వి)

పేటేరు చేనేత పారిశ్రామికుల సమ్మె

రేపల్లె, జూన్ 5:—

పేటేరు చేనేత పారిశ్రామికులు, శ్రీ బూదాటి వెంకటరత్నంగారి అధ్యక్షతను సమావేశమై అఖిల భారత చరఖాసంఘంవారి పేటేరు బ్రాంచివారు ఇది వరకు యిచ్చు మజూరీలో 0-0-6 తగ్గించినందున నీరికి ఖద్దరునడ్డ నెయ్యకుండా సమ్మె ప్రారంభింపతీర్మానము గావించిరి. (స్వ. వి.)

నందికొట్కూరుతాలూకా కాంగ్రెసు సంఘం

నంద్యాల, జూన్ 4:—

నందికొట్కూరు తాలూకా కాంగ్రెసు కార్యకర్తలుగా యీ దిగువవారలు కర్నూలు జిల్లా కాంగ్రెసు కార్యనిర్వాహక సంఘమువారిచే నియమింపబడిరి.

శ్రీయుత ఏ. కేశవరావు అధ్యక్షులు; శ్రీయుత వై. స్వామిరెడ్డి కార్యదర్శి, శ్రీయుతులు చంద్రా వెంకటరెడ్డి, ఎం. ఎల్. ఏ., జే. తిప్పయ్య, జే. సుంకన్నగౌడు, పి నారాయణరెడ్డి, గుబ్బాశేషిరెడ్డి, దారం సుంకిరెడ్డి, దువ్వలనరసింహారెడ్డిగార్లు సభ్యులు. (స్వ. వి.)

గురజాల పంచాయితీబోర్డు ఎన్నికలు

గురజాల, జూన్ 6:—

ఇదివరలో రద్దుకాబడిన గురజాల పంచాయితీ బోర్డుయొక్క ఎన్నికలు మొన్న జరిగెను. 1. అంకాలు బిల్లెక్‌గాడు 2 పెనుగొండ ఆదెయ్య, 3. షేక్ చినకన్నుసాహెబు 4 మల్లాది నరసింహమూర్తి బి. ఏ; (నకిలు) 5. జింకా వెంకటసుబ్బారావు బి. ఏ; (నకిలు) 6. జక్కా కోటయ్య 7. పోటు వెంకటనరసు 8. పోటు మల్లయ్యగార్లు ఎన్నుకొనబడిరి. తతిమ్మా ఏడుస్థానములకు పోటీ లేకుండా ఎన్నికలు జరిగినవి. (స్వ. వి.)

సి. ఆర్. గారి ప్రచారం

శ్రీ మారిన సుబ్బారావు ఎం. ఎల్. ఏ. గారి ఖండన

రాజమహేంద్రవరము, జూన్ 1:—

శ్రీ మాన్ సి. రాజగోపాలాచారిగారి వైఖరిని గురించి మా ప్రతినిధి ప్రశ్నింపగా శ్రీ మారిన సుబ్బారావు ఎం. ఎల్. ఏ. గారిట్లు తెల్పిరి:—"అఖిలభారత కాంగ్రెసు సంఘమువారు శ్రీ సి. రాజగోపాలాచారిగారిచే ప్రవేశపెట్టబడిన పాకిస్థాన్ తీర్మానమును నిరాకరించిన పిమ్మట వారు దానిని గురించి ప్రచారముగావించుట ఎంతయు అసమంజసము, క్రమభంగము. దేశమును మతముల వెంబడి విభజింప పూనుట ఎంతయు కూడనిపని. ఇది ఏదేశమందును కానరాదు. (స్వ. వి)

శ్రీ మరువాడ శంభన్నశాస్త్రిగారి షష్టిపూర్తి

అమలాపురం, జూన్ 5:—

శ్రీ మరువాడ శంభన్నశాస్త్రిగారి షష్టిపూర్తి ఉత్సవం ఈనెల 3 వ తేదీన బుచ్చయ్య అగ్రహారం విజయనగరం సంస్థానం పండితులు శ్రీ పేరి లక్ష్మీనారాయణ శాస్త్రిగారి అధ్యక్షతను జరుపబడెను. పలువురు పండితులు శ్రీ శాస్త్రిగారి పాండిత్యమును ప్రసంగించుచు మాట్లాడిరి. శాస్త్రిగారికి రూ 1500/- కానుకగ ఇవ్వబడెను.

శ్రీ కర్రా అగ్గన్నశాస్త్రిగారు రచించిన చిద్గగన చంద్రిక ముద్రణమునకై శ్రీ శంభన్న శాస్త్రిగారు తమ కొసగిన మొత్తము నుండి నూరురూప్యములు విరాళ మొసగిరి. (స్వ. వి.)

ఆంధ్రరాష్ట్ర పత్రికారచయితల సభ

ఏలూరు, జూను 6:—

ఆంధ్రరాష్ట్ర పత్రికారచయితల మహాసభ జరుపు ఏర్పాట్లగూర్చియు సంఘపు ఆర్థికస్థితిని బలపరచేమార్గముల గూర్చియు దక్షిణ ఇండియా పత్రికారచయితల సంఘము నొకదానిని ప్రారంభించే విషయమును తదితర విషయములను ఆలోచించుటకు ఆంధ్రరాష్ట్ర పత్రికారచయితల సంఘం యొక్క కార్యవర్గసభ జూను 13వ తేదీ శనివారం మధ్యాహ్నం 2-30 గంటలకు ఏలూరులో మోతేవారి సత్రమున జరుగును. సభ్యులెవరైనను తీర్మానాలు ప్రతిపాదింపదలచినయెడల వాటిని కనీసం రెండురోజులైనా ముందుగా కార్యదర్శికి అందజేయవలెను.

దంపుడు బియ్యం

అఖిలభారత గ్రామపరిశ్రమల సంఘమువారే నడ్పుచున్న పొందలిడి బిటమిన్ రైస్ అనే సి యే మన్ ద్వారా తెనాలిలో తయారగుచున్న అన్నిరకముల దంపుడు బియ్యములను అడ్వాన్సుబంపుతూ అడ్డరులనిచ్చి తెప్పించుకొనగోరుదాను.

మద్ది వెంకటరంగయ్య, గుంటూరు.

తెల్లవారి పడకనుండి లేచు విధానము

ఈక్రింది మార్గమును అనుసరింపుడు:-



1 ఒడలు విరుచుట

2 శిరోజములు దట్టముగా పెరిగి యౌవనవంతముగా నుండుటకు నారికేళ కేశతైలమును బాగుగా తలకు రుద్దుట.

3 తరువాత బ్రష్‌తోగాని, దువ్వెనతోగాని దువ్వుట. ఈ సువాసనయుతమైన నారికేళ కేశతైలము మీ కురులకు కాంతిని, మృదుత్వమును చేకూర్చును.

మీ కేశములు ఆరోగ్యవంతముగా, మనోహరముగా నుండుటకు ఎల్లప్పుడు సువాసనయుతమైన నారికేళ కేశతైలమును ఉపయోగించుడు. అన్ని గొప్ప అంగళ్ళలో దొరకును.

సువాసనయుతమైన నారికేళ కేశతైలము

టామ్‌కో నేల్సు డిపార్టుమెంటు, A TATA PRODUCT మదరాసు అండు సికింద్రాబాదు.

ది తాతా ఆయిల్ మిల్స్ కం॥ లి॥ తాతాపురం. బొంబాయివారిచే తయారుచేయబడినది.

పోట్లకు, నొప్పులకు ఇంతకంటె మంచిమందు లేదు

లిటిల్సు

ఓరియంటల్ బాం

వాడినంతనే బాధ తగ్గును.

నాసలవో అనుసరించి

ఎల్లప్పుడు ఒకసీసా **సిరోలిన్** "రోచ్"ను మీవద్దనుంచు కొనుడు వెంటకొనిపోవుట సులభము

దగ్గు, పడిసెము, తదితర శ్వాసకోశ బాధలకు ఇదొక్కటే గుణమునిచ్చు చున్నది

విదేశధరలు

లండను వెండి బంగారు

లండను, జూన్ 8

	కడపటి ధర	నేటిధర
వెండి హాజరు	23-1/2	23-1/2
వాయిదా	23-1/2	23-1/2
బౌన్సుబార్ బంగారు పౌ.	8-8-0	8-8-0

లండను స్టాక్ మారకము

లండను, జూన్ 8:—

	కడపటిధర	నేటిధర
యూ పాయిపత్రములు	3½% పౌ 62/-	62/-
కాన్‌సోల్సు	2½% 82-9/16	82 7/16
కన్వర్షనులోను	3½ 107-1/4	107-1/4
యుద్ధపత్రములు	3½ 105-1/16	105-1/6
ఫండింగులోన్	4% 115/-	115/-
విక్టరీబాండ్లు	4% 114-3/8	114 3/8
చార్టర్డు బ్యాం॥ ఐ. ఎ. & సి,	7/-	7-1/16
ఈస్టరను బ్యాంకు	పౌ 4-1/8	4-1/4
హాంగ్ కాంగ్ ష్యాంగే బ్యాంకు	58/-	59/-
నేషనల్ బ్యాంకు ఆఫ్ ఇండియా	28½	29¾

లండను మారకము

లండను, జూన్ 8:—

తంతెనూద	కడపటిధర	నేటిధర
లండను-న్యూయార్కు	4.02-1/2	4.02-1/
,,	4.03½	4 03½
,, మాడ్రిడ్	40.5	4 .5
,, మాంట్రియల్	4 43/4	4.43 4
,, బరక్	17.3/17.4	17.3/17.4
,, బొంబాయి(కా)	1/5-31/32	1/5 31/32
,, బొంబాయి (వి)	1/6-1/32	1/6-1/

న్యూయార్కు దూది

	న్యూయార్కు, జూన్ 8 — శనివారము క్లోజింగు	సోమవారము క్లోజింగు
జూలై	17.90/17.91	17.59/17.59
అక్టోబరు	18.20/18.20	17.90/17.94
డిసంబరు	18 32/18 37	18.02/18 05
జనవరి	18 42/18.42	18.10/18 10
మార్చి	18.58/18 53	18 20/18 20
మే	18 60/18 60	18.30/18 30

మధ్యరకము హాజరు 19.44 19 13

July (Highest) 18.10 at 10 49

,, (Lowest) 17.59 at 2 42

న్యూయార్కు మారకం

న్యూయార్కు, జూన్ 8:—

	వెనకటి ముగింపు	నేటి ముగింపు
టి. టి. న్యూయార్కు	లండనుమీద	4.03¾ 4 03¾

బొంబాయి ప్రత్తిధరలు

బొంబాయి, జూన్ 8 —

బొంబాయి ప్రత్తిమార్కెటులో ముగింపువేళకు ధరలీ క్రిందివిధముగా ఉన్నవి:—

		రూ. అ. పై
బ్రోచ్	(జూలై-ఆగస్టు)	196 12 0
ఉప్రా	(జూలై)	174 12.0
బెంగాల్	(జూలై)	165 0 0
బ్రోచ్ అత్యధికధర	(జూలై-ఆగస్టు)	203-12-0
,, అత్యల్పధర	(జూలై-ఆగస్టు)	196-8-0

న్యూయార్కు దూదిధర తక్కువగా నుండిన వార్తలు విన్నప్పటికి బొంబాయి దూదిధర పెరిగి తరువాత లాభనిర్ణయంవల్ల నుండగుచెను. ముగింపువేళకు మందంగా నుండెను.

బొంబాయి పంటలు

బొంబాయి, జూన్ 8:—

అనిసెగింజలు	(సెప్టెం)	రూ 7-13-0
పేరుసెనగలు	(ఆగస్టు)	రూ 55 10 0

(అ. ప్రె)

శాస్త్రీయమైన హోమియోపతీ మందులు, గ్రంథములు, మందులపెట్టెలు మొదలగునవి సరసమైన ధరలకు దొరుకును.
డాక్టరు లంక రామారావు,
కానూరగ్రహారము, కానూరుపోస్టు.

వేదం వేంకటరాయశాస్త్రిలవారి
కథా సరిత్సాగరము
అద్భుత నీతి వ్యవహార కథలు.
సులువైన వచనము.
భాగములు I, II, III, V, VI సిద్ధముగా నున్నవి. IV భా. అచ్చు నుచున్నది ఒక్కొక భాగము రు. 1-4-0. వేదము వేంకటరాయశాస్త్రి అండ్ బ్రదర్స్, పాగతోట, నెల్లూరు.

మదరాసు ధరలు

వేరుసెనగ

చెన్నపురి, జూన్ 9

(531 పౌ॥ బా॥ 1-కి ఎక్సు కోస్తాగిడ్డంగులు)	
మెషిన్ పప్పు ఆఫీసురకం	36-0-0 36 8.0
వేరుసెనగనూనె (ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-కి) వెల చెక్కురకం	84-0-0 85-0-0
ఎక్సెల్లర్	86-0-0 87-0-0
టెంకాయనూనె 38 పౌనులుగల డబ్బా 1-కి	11-4-9
ఆముదము (మిల్ డిలివరి) ఎక్సుసెల్లర్ ఫర్ ఇంగ్లీషు కాండి 500 పౌనులు గలది 1-వ రకం	115-0-0

చక్కెర

ప్యాకీ యస్. ఓ. ఆర్	39-4-9

స్వదేశీ మిల్లునూలు

మద్రాసు, జూన్ 8:—

జపాను పట్టుపలె కనబడునూలు (5 పౌనుల కట్ట)	రు. అ. పై
64/2 నిప్పాన్ చలవరకం	16-0-
64/2 కనుగ చలవరకం	17-8-0
84/2 నిప్పాన్ చలవరకం	—
జపాను రయాన్ నూలు (సింగిలు) (10 పౌనుల కట్ట)	150 (ఏ)
పూడి 30-0-0 (150 నెం. 1) జోతి	30-0-
జపాను రెయాన్ నూలు (డబుల్సు)	
మధురమిల్లు నూలు 20 నెం. (10 పౌనులకట్ట) బూడిదరంగు	8-12-0
40 నెం. (5 పౌ॥కట్ట) బూడిదరంగు	6-12-
60 నెం (5 పౌనులు) బూడిదరంగు	10 5 0
60 నెం (5 పౌనులు)	12-8-
(కోయంబత్తూరు మిల్లునూలు) మదరాసు ధరలు	
20½ నంబోడియా (10 పౌ॥ కట్ట)	8-10
40 నెం రంగనిలాస్ (10 పౌ)	18 5-0
40 నెం కామధేను (10 పౌ)	18-5-
60 నెం పయనీరు (5 పౌ)	10-4-0
80 నెం. పయనీరు (5 పౌనులు)	13 4
00 నెం. పయనీరు ,,	16-12-0
,, ఇతరరకాలు ,,	15 0-0
28 నెం (10 పౌ)	10-10-
30 నెం ,,	10-12-0
32 నెం ,,	11-4-0

లోహపు మార్కెటు

మదరాసు, జూన్ 9:—

కంపుమలాము రేకులు:— డోరియా రేకులు 24 గేజి హండ్రెడు వెయిటు కట్ట	32-0-0
26 ,, ,, బండలు	55-0-0
పాదారేకులు:— 26 గేజి హండ్రెడ్ వెయిటు	24 గేజి రూ 45-0-0
,,	26 గేజి రూ 50-0-0
మెటల్ షీట్సు గుండ్రనివి యం. యస్. చదరమైనవి (హండ్రెడ్ వెయిట్)	
పలం. యస్. గుండ్రనివి 3/16	36-0-0
1/4	34-0-0 5/16 32-8-0
3/8 టు 1	31-0-0 1/2" టు 1" 28-8-0
కడ్డీలు వివిధ సైజులవి హండ్రెడ్వెయిటుకు	28-0-0 రూపాయలనుండి 35-0-0 రూపాయల వరకు.
స్వీడిష్ కడ్డీలు	¼" టు ⅛" × 1"టు 8" 60-0-0
ఆక్సిల్ కడ్డీలు	1½" నుండి 2 35-0-0
(ఉక్కు రేకులు బారంవెల) (ధరలు నూటికి ప్రకారం)	
1" × 2" × 2	రేకులు బా. 1-కి 35-0-0
,, ,, ,,	45 0 0
యం. యస్. రేకులు (హండ్రెడ్ వెయిటు)	8/16" టు ⅜" 50-0-0
యం. యస్. పీపాకట్లు	1/16" × 1" టు 2" 40-0-0
,,	½" × 1" టు 1¾" 85-0-0

బంగారు వెండి ధరలు

చెన్నపురి, జూన్ 9:—12-30 గం॥

పవరను 1-కి	(టోకుధర)	86-14-0
పవరను 1 కి	(చిల్లరధర)	87-0-0
మింటుబార్ గోల్డు రు॥ 1-కి	(రెడి)	48-4-0
గోల్డుమూసా తులము 1-కి		47-12-0
నీమ వెండి తులము 100-కి	(రెడి)	81-0-0
వెండి ,,	(వాయి)	77-12-0
వెండి తులం 1-కి		0-13-6

మదరాసువిశ్వ విద్యాలయ పరీక్షలు

యం. యల్. బి. యస్. యస్. సి. డిగ్రీ (రెండోభాగం) పరీక్షలు జూలై 15 బుధవారం చీపాకులో విశ్వవిద్యాలయ భవనము నందు జరుగును. యం. యల్. డిగ్రీ పరీక్షలో వెనుకటిలాగా రోజుఒకటికి ఒక పత్రం ప్రకారం రెండు పత్రాలలో పరీక్ష యుండును.

మిడ్వే యుద్ధం

(1 వ పేజి తరువాయి)

బడిన 5-5-3 దామాషాకు మించిన బలమైన నౌకాదళమును కలిగియుండెననట నిస్సంశయము. ఈ 5-5-3 దామాషా ప్రకారము మూడు జపాను యుద్ధనావలకు అమెరికను యుద్ధనావలున్నప్పటికినీ అమెరికను నావలు పసిఫిక్‌లో చాలామారము తిరుగబలసివచ్చుటవల్ల జపానువారికి వారి దేశీయ సముద్రములలో నుండిన బలముకంటె అమెరికాకు ఎక్కువ నౌకాబలము లేకుండెను. జపానువారు ఆ పద్ధతిప్రకారము మన సముద్రములలోనికి ప్రవేశిస్తే వారికి లోటు ఇంకా చాలా ఎక్కువగా నుండేది." అని ఆడ్మిరల్ కింగు చెప్పెను.

వచ్చేవారంలో ప్రవాళ సముద్రయుద్ధం గురించి తెలుపగలము. అది ఇప్పు డు మిడ్వే లంక పడమట జరుగుచున్న కొన్నిసంగతులపైన ఆధారపడియుండును. అని ఆడ్మిరల్ కింగు ఒకరికి వ్రాసిన ఉత్తరము కూడ ప్రకటనలో చేర్చబడెను.

శత్రునావలు మరల రావచ్చును

వాషింగ్టను, జూన్ 8:—

జపాను యుద్ధనావలు మిడ్వేప్రాంతమునుండి ఉపసంహరించుచుండగా ఉత్తర పసిఫిక్‌లో, మిడ్వేపడమట యుద్ధచర్య సాగుచున్నదని యునైటెడుస్టేట్సునౌకాదళ సర్వసేనాని ఆడ్మిరల్ కింగు చెప్పెను. జపాను యుద్ధనావలు మరల రావచ్చునని ఆతడనెను. శత్రువుకు కలిగిన నష్టములతో పోల్చిచూస్తే ఇంతవరకు యునైటెడుస్టేట్సు నష్టములు అంత ఎక్కువకాదని ఆతడు చెప్పెను.

అడ్మిరల్ నిమిట్జు ప్రకటన

అడ్మిరల్ నిమిట్జు పెరల్ హార్బరునుండి వెలువరచిన ప్రకటనలో జపానుయుద్ధనావల ఉపసంహరణతో పసిఫిక్ యుద్ధము ముగిసినట్లు చెప్పిరి. మరి రెండుజపానుక్రూయిజర్లుకూడ చెడిపోయిన వని ఆతడు తెలిపెను. ఆ ప్రకటనయిట్లుండెను.

"శత్రువు వెనకకు వెళ్లిపోవుచున్నట్లున్నది. నిన్నరాత్రి శత్రుబలముల ఆచూపోయినది మరి రెండు శత్రుక్రూయిజర్లు పాడు చేయబడినవి. ఆన్నిని పేదికలను పరిచూచిన తర్వాతగాని, ఈ క్రూయిజర్లు మూడోనంబరు ప్రకటనలో తెలిపిన శత్రునష్టములలో చేరినవో చేరలేదో, ఇంతకన్న చెడిపోయిన వెన్ని క్రూయిజర్లో నిశ్చయంగా చెప్ప వీలులేదు. ఒక శత్రుడిస్ట్రాయరు ముంచివేయబడెను. ఒక యునైటెడుస్టేట్సు డిస్ట్రాయరును శత్రు జలాంతర్గామి ముంచివేసినది గాని దగ్గరనున్న నావలు అందులోని మనుష్యులను రక్షించినవి. కాబట్టి జననష్టము తక్కువ. హవాయి లంకల బృందప్రాంతమున కొద్ది జలాంతర్గామి సంచలనము తప్ప పసిఫిక్‌లో ఈప్రాంతము ప్రశాంతముగ నున్నది."

ఉత్తర పసిఫిక్‌స్థితి స్పష్టంకాలేదు

ఉత్తర పసిఫిక్‌లో "ఏమో జరుగుచున్నది" అని ఆడ్మిరల్ కింగు చెప్పియుండెను. కాని, సోమవారంసాయంత్రం చాలాసేపటివరకు కూడా ఆసంగతి స్పష్టంకాలేదు. గత బుధవారం అల్యూషియన్ లంక స్థావరముపైన జపానువారు రెండు విమానదాడులు జరిపి నప్పటినుండి అక్కడ ఏమిజరుగుచున్నది తెలియరాలేదు. పరిస్థితి అయోమయంగానున్నదని అడ్మిరల్ కింగు చెప్పిన మాట ఇంకా నిలచియున్నది.

మిడ్వే యుద్ధఫలితములు

జపానువారికి పెకాపరు జలసంధిలో తర్వాత కోరలు, సముద్రంలో, తర్వాత మిడ్వేలో కలిగిన నష్టములవల్ల, పూర్వం జపానుకు పసిఫిక్‌లోనుండిన అపార నౌకాబలస్థితి చాలామారినది. అయినప్పటికిని జపానుకు ఇప్పటికినీ కల మొత్తము నౌకాసంఖ్యయు యునైటెడు దేశముల శక్తిసామర్థ్యాలకు బరిపిడిగా నుండగలదు. కాని ఇందులో మంచిసంగతి ఒకటియున్నది. జపానువారు కాపాడుకొనవలసినప్రాంతము అతివిశాలమై యున్నది. అందువల్ల ఏ ఒక్కచోటగూడ తనబలము నంతా మిత్రమండలిమీద కేంద్రీకరించలేదు. అమితనష్టములు కలిగినా జపానుమరలవిజృంభణ సాగించడానికి తగినన్ని నావలున్నవి. మూడు మొదలు అయిదువరకు జపానువిమాన వాహకనావలు, అందులోని విమానములన్ని నాశనం కావడం చాలా సంతోషింపదగిన విషయము. అనగా జపానుకు తొలుత ఉండిన విమానవాహక నావలలో సగం నాశనమైన వన్నమాట. ఈ కాలపు యుద్ధంలో ఈ రకం నావ చాలా ప్రయోజనకరమైనదిగా బట్టి జపానువారికి ఈ నష్టము ప్రమాదకరమైన దెబ్బగా నుండగలదు పైగా, కొత్తనావలను ఉత్పత్తిచేయుటలో యునైటెడుస్టేట్సుకంటె జపానుకు శక్తి తక్కువని అడ్మిరల్ కింగు నొక్కి చెప్పుటబట్టి ఈ నష్టముల ప్రాముఖ్యత బాగా బోధపడగలదు.

జపానుకు తొలివిజయములు, పరాజయములు కూడ ముఖ్యంగా విమానబలం ద్వారానే కలిగిన వని ఇక్కడి వ్యాఖ్యాతలు ప్రత్యేకంగా చెప్పి, జపాను దుర్గములపైన, జపాను దేశముపైన పోటు సాగించుటకు ముందు వైమానిక బలాధిపత్యం సాధించవలెనని అంటున్నారు.

మద్రాసు విశ్వవిద్యాలయం

(8)

పరీక్షాఫలితములు

యల్. టి. డిగ్రీ పరీక్ష

(కొత్త రెగ్యులేషన్లు)

II క్లాసు:—1 19 20 33 36 38 to 41 47 53 to 55 73 75 77 78 85 93 94 96 106 130 131 142 155 156 160 to 162 166 170 229 232 245 250 262 264 266 279 284 285 294 313.

3 వ క్లాసు:—2 to 6 9 to 13 16 21 to 26 28 to 30 34 35 37 42 to 44 48 50 52 56 57 59 to 64 68 to 72 74 76 79 80 82 83 87 89 90 92 95 97 to 101 103 107 to 109 111 to 116 118 to 125 127 to 129 132 to 135 137 139 to 141 143 144 146 148 149 151 153 154 157 158 159 163 to 165 167 to 169 171 to 178 183 to 185 188 to 190 192 194 to 199 201 to 203 206 to 213 215 to 228 230 231 233 to 244 246 to 249 251 to 253 255 to 257 260 261 263 265 267 271 273 275 to 278 280 to 282 286 287 288 291 292 295 297 299 to 304 307 311 312 314 to 317 320.

(పాత రెగ్యులేషన్లు)

3 వ తరగతి:—325 మరియు 321.

ఓరియంటలు టైటిలు పరీక్షలు

విద్వాన్ 7 ఏ రెగ్యులేషను

ప్రిలిమినరీ:—244 to 246 378 379 381 to 383 497 500 502 to 505 553 554 558 to 560 973 మరియు 975.

ప్రిలిమినరీ అండు ఫైనలు

ఫైనలు:—2 వ తరగతి 293 437 531 మరియు 577.

3 వ తరగతి:—295 to 297 299 433 524 526 580 581 584 585 1045 మరియు 1050.

7-బి. రెగ్యులేషను

ప్రిలిమినరీ నెం:—18 19 21 to 23 27 35 65 66 71 74 to 76 78 to 83 146 149 248 250 398 401 405 410 413 416 to 420 424 428 508 513 514 562 563 566 567 572 654 658 660 663 667 673 675 677 678 680 686 689 692 693 839 840 844 977 980 984 991 to 995 997 998 1006 1007 1011 1015 1017 to 1019 1027 1028 1030 1032 1034 1157 1161 1165 1168 1169 1172 1173 1261 to 1263 1265 1282 1284 to 1286 1339 to 1341 1351 1359 and 1360.

ప్రిలిమినరీ ఫైనలు

2 వ తరగతి నెం. 39 519 1039 and 1041.

3 వ తరగతి నెం. 41 86 520 576 700 1040 1042 1287 1377 1381 1384 and 1453.

ప్రిలిమినరీలో మాత్రం ప్యాసైనవారు.

37 38 88 293 521 1043 1192 1254 1266 1267 1283 1289 1375 to 1380 1383 1385.

2 వ తరగతి ఫైనలు:—92 448 460 906 1068 1070 1072 1075.

3 వ తరగతి:—42 to45 89 94 95 97 102 105 157 to 159 162 163 300 301 303 304 307 311 444 445 447 454 455 458 459 465 466 536 586 588 590 to 592 703 706.907 1057 1061 1065 1066 1069 1071 1073 1074 1076 1077 1082 1086 1088 1091 1095 1097 1197 1198 1203 1291 1292 1295 1393 1396 1397 1399 1455.

7 సి. రెగ్యులేషను క్రింద యెవరు ప్యాసు కాలేదు.

అపుజులు-ఉల్-ఆతీబా.,

ప్రిలిమినరీ-ఫైనలు, ఒక్కవిద్యార్థి ప్యాసయ్యెను.

తర్జీమా-కమిలు ఫైనలులో ఒక విద్యార్థి తప్పెను.

పట్నంలోకి జనం వస్తున్నారు

చెన్నపురి, జూన్ 9:—

పట్నంలోకి నెల్లాళ్లుగ జనంవస్తున్నారు. మాంబలం మొదలైన ప్రాంతాల్లో ప్రమాదం లేదని తలచినచోట్ల మకాం పెడుతున్నారు పెద్దమంది స్త్రీలు, పిల్లలు బజారులందు యికరచోట్ల కనపడుచున్నారు. కట్టెలకు, బొగ్గులకు ఇబ్బందిగా ఉంది.

మదరాసు రేడియో

బుధవారం, జూను 10

కార్యక్రమ వివరములు

(211; 41.27; 60 98 మీటర్లు.)

వార్తలు

ఆరవంలో వార్తలు. ఉద. 7.20 గం మధ్యా. 2-0 గం. సాయం. 6-35 గం. రాత్రి. 8-25 గం. తెలుగులో వార్తలు. ఉద. 7-30 గం. మధ్యా. 2-5 గం. సాయం. 6-25 గం. రాత్రి. 8-20 గం. ఆంగ్లమున వార్తలు. ఉద. 8-0 గం, మధ్యా. 1-30గం. సాయం. 6-0 గం. రాత్రి. 9-20 గం. వాణిజ్యవార్తలు. 6-15 గం. స్థానికవార్తలు. 9-15 గం. మళయాళం వార్తలు. సాయం. 5-45 గం. కన్నడమున వార్తలు. సాయం. 5-52 గం. బి. బి. సి. కార్యక్రమం. రాత్రి. 9-30 గం. నుండి 10-0 గం.

సంగీతం

టి. లక్ష్మీనారాయణశాస్త్రి (వీణ) మధ్యా. 1-0 గం; రాత్రి.7-15 గం. ఏ. ఐ. ఆర్. విద్వాంసుడు. (గాత్రం) మధ్యా. 2.10 గం. టి. భాగ్యలక్ష్మి (గాత్రం) మధ్యా. 2-30 గం., సాయం. 5-45 గం. 6-45 గం. సి. కదిరివేలుపిళ్లై (నాగస్వరం) సాయం. 5-0 గం. ఇ. వి. రామచంద్ర అయ్యరు (గాత్రం) 7-45 గం. రాత్రి. 9-30 గం. ధర్మసంకటం (తమిళనాటకం) (ఢిల్లీనుండి ప్రసారం.) రాత్రి. 8-30 గం.

ప్రసంగాలు

స్త్రీలకై కార్యక్రమం (ఇంగ్లీషు) సాయం. 4-0 గం. బదులుదాడి. సాయం. 6-10గం. తమిళప్రసంగం. సాయం. 7-0 గం. అమెరికనువిమర్శ. ఢిల్లీనుండిప్రసారం. రాత్రి 8-30 గం. మన యుద్ధప్రయత్నం గూర్చి ప్రసంగం. రాత్రి. 9-0 గం. గ్రామీయులకై ప్రసారం. సాయం. 6-35 గం.

గ్రామఫోను రికార్డులు

ఉద. 7-0 గం; 7-40 గం; 8-10 గం. మధ్యా. 1-35 గం, సాయం. 4-30 గం, 6-20 గం.

THE BOMBAY MUTUAL LIFE ASSURANCE SOCIETY, Ltd.

బొంబే మ్యూచుయల్ లైఫ్ అష్యూరెన్సు సొసైటీ, లిమిటెడ్.
(స్థాపితము 1871.)
భారతదేశమున అనాదిగానున్న గొప్ప మ్యూచుయల్ లైఫ్ ఆఫీసు.
గత 70 సం॥నుండి భారతదేశమునకు సేవచేయుచున్నది

హెడ్ ఆఫీసు:
బొంబే మ్యూచుయల్ బిల్డింగు,
ఫోర్టు, బొంబాయి.
సరసమైన షరతులకు ఏజంట్లు కావలెను.
ఈదిగువ అడ్రసుకు దరఖాస్తులను పంపుడు:
యస్. ఏ. రామస్వామి అండ్ బ్రదర్సు,
మదరాసు రాజధాని, తిరువాన్కూరు, కొచ్చిన్ సంస్థానములకు చీఫ్ ఏజంట్లు:
సేలం.

LACTOPEPTINE

లాక్టోపెప్టిన్ అజీర్ణమును అంతమొందించును



ప్రజలు అనుభవించు బాధలకు పదిలో తొమ్మిదవంతు అజీర్ణమే కారణము. మీరు సాధారణముగా భుజించు ఆహారములో మీకు ఆరోగ్యమును, పుష్టినయిచ్చు పదార్థము యుండవలెను. ఆ యాహారము మీకు కడుపులో నుంట గలుగజేసి, వాయువుచేరి కడుపు ఉబ్బిన మీ రెట్లు ఆరోగ్యవంతులుగా నుందురు? లాక్టోపెప్టిన్ సేవించిన ఈబాధలనుండి అతిత్వరలో విముక్తులగుదురు. లాక్టోపెప్టిన్ ఆహారము సహజరీతివలె జీర్ణమగునట్లు చేయును.

లాక్టోపెప్టిన్‌లోని సహజసుగుణ మిదియే. సహజరీతివలె ఆహారము జీర్ణమగును. సహజముగా జీర్ణమగుటకు పదార్థములు (పదరకూ, అపదార్థములు దీనిలో నున్నవి. మీ భోజనానంతరము దీనిని సేవించి పరీక్షించి చూడుడు. ఎట్టిభారమాని, కష్టమునాని లేకుండ ఉల్లాసముతో నుందురు. మీకు చూపినగుణమునకు మీరే ఆశ్చర్యపడుదురు. లాక్టోపెప్టిన్ మూడువిధములుగా లభించును. బిళ్ళలు, పొడి, ద్రవము. అందరు కెమిస్టులవద్ద, అన్నిడ్రగ్గిస్టులలో అమ్మబడును.

Vacancies exist for ENGINE ROOM ELECTRICAL AND ORDNANCE ARTIFICERS in the ROYAL INDIAN NAVY



Join the R. I. N. and learn a trade. First class training in Marine and Electrical engineering is given free plus pay commencing at Rs. 100/- per month, rising to Rs. 180/- per month.

Free Food to suit Vegetarians or Non-Vegetarians. Accommodation and Uniform provided together with Uniform allowance.

QUALIFICATIONS.

(1) EDUCATIONAL. Matriculation or its equivalent.

(2) TECHNICAL.

Either (a) Diploma or Certificate in Mechanical or Electrical Engineering, of a recognised Technical Institute or College. Final year Students of the above courses are eligible to apply.

Or (b) Four years apprenticeship in a Dockyard or an Engineering firm of repute.

AGE. 20-25 years.
The upper limit may be relaxed in special cases of Marine experience.

Candidates are required to enrol for a period of 10 years (5 years in the Active Service and the remainder in the Royal Indian Fleet Reserve).

60 DAYS LEAVE PER ANNUM, subject to exigencies of the service, is granted with free return passage. Free Railway Warrants will be issued for interview, and candidates if selected must be ready to enrol immediately.

Application forms can be obtained from

(a) College Principals,

(b) Technical Recruiting Officer, Cornwallis Barracks, Trinity Road, Bangalore.

Or if you have any difficulty, from A. G. 2 (b), Recruiting Directorate, A. G.'s Branch, General Headquarters, New Delhi.

When completed application forms must be sent to the Technical Recruiting Officer, Cornwallis Barracks, Trinity Road, Bangalore, to arrive not later than the 21st June, 1942.

GD-1

Printed & Published by S. Sambhu Prasad at the AndhraPatrika Press, 7 Thambu Chetty Street Madras